17.05_Thur-Tharanam 1-8.qxd 5/16/2024 9:09 PM Page 1





www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

సంపుటి : 08 సంచిక : 219 వైఎస్ఆర్/కడప శుక్రవారం 17 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 219 YSR/KADAPA Friday 17 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00


**తరణం శుభమస్తు**
**శుక్రవారం మే 17 ,2024**

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువువైశాఖ మాసం - శుక్ల పక్షంతిథి:నవమి ఉ9.06 వరకువారం:శుక్రవారం(భృగువాసరే )నక్షత్రం:పుబ్బ రా9.37 వరకుయోగం:వ్యాఘాతం ఉ10.08 వరకుకరణం:కౌలువ ఉ9.06 వరకుతదుపరి తైతుల రా10.06 వరకు వర్జ్యం:ఉ.శే.వ5.45వరకుదుర్ముహూర్తము:ఉ8.05 - 8.56మరల మ12.21 - 1.13అమృతకాలం:మ2.34 - 4.29రాహుకాలం:ఉ10.30 - 12.00 యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

## ఏపీ ఫలితాలపై తొలిసారి స్పందించిన సీఎం జగన్

అమరావతి:, మే 16 . (తరణం బ్యూరో): ఏపీ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తొలిసారి స్పందించారు. "ఏపీలో వచ్చే ఫలితాలను చూసి దేశం మొత్తం ఆంధ్రావైపే చూస్తుంది.గతంలో 151 అనేదే చాలా పెద్ద నెంబర్.. 22 ఎంపీ స్థానాలు కూడా చాలా పెద్ద సంఖ్యే.. ఈసారి 151 కంటే ఎక్కువ స్థానాలు, 22 ఎంపీ స్థానాలు కంటే ఎక్కువ సాధిస్తాం" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. గురువారం విజయవాడలోని బెంజి సర్కిల్ వద్ద ఉన్న ఐప్యాక్ ఆఫీసుకు వెళ్లిన సీఎం జగన్.. ఐప్యాక్ టీం) సభ్యులతో సుమారు 20 నిమిషాల పాటు మాట్లాడారు. ఐప్యాక్ టీమ్ ఈసారి కూడా వైసీపీకి ఎన్నికల సర్వేలు చేస్తున్న విషయం తెలిసిందే.ప్రశాంత్ కంటే రిషీ టీం చాలా వర్తీ... ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "మీరు ఏడాదిన్నరగా అద్భుతంగా పనిచేశారు. మీ కృషి వల్లే టార్గెట్‌ను సాధించగలుగుతున్నాం. రిషీ చేసిన ఎఫర్ట్ కూడా చాలా గొప్పది. చాలా మందికి ప్రశాంత్ కిషోర్ ఏం చేస్తున్నారో తెలియడం లేదు. ప్రశాంత్ కిషోర్ కన్నా రిషీ టీం చాలా వర్తీ. ఏపీ రిజల్ట్స్ దేశంలోని ప్రతీ ఒక్కరిని ఆశ్చర్యపరుస్తాయి. జూన్ 4న వచ్చే నెంబర్లు గతంలో ప్రశాంత్ సాధించిన వాటికన్నా గొప్పగా వస్తాయి. ఎన్నికల తరువాత కూడా మీ టీం సేవలు కొనసాగించండి" అని సీఎం జగన్ పేర్కొన్నారు. సీఎం జగన్‌తో పాటు మంత్రులు బొత్సా సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,



నందిగం సురేష్, శ్రీకాంత్ రెడ్డిలు ఉన్నారు. ఐప్యాక్ టీంతో భేటీ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి జగన్ తాడేపల్లి నివాసానికి బయలుదేరి వెళ్లారు.

## రాహుల్ గాంధీ కోసం రాయ్ బరేలికి క్యూ కట్టిన టీ కాంగ్రెస్



హైదరాబాద్: మే 16 (తరణం బ్యూరో)కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కోసం తెలంగాణ కాంగ్రెస్ నేతలంతా రాయ్ బరేలికి క్యూ కట్టారు. రాహుల్ గాంధీ రాయ్ బరేలి నుంచి బరిలోకి దిగిన విషయం తెలిసిందే.రేపు లేదా ఎల్లుండి రాయ్ బరేలిలో ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. తెలంగాణ ఎన్నికలు ముగిసినందున రాయ్ బరేలిలో ప్రచారానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్లారు. ఇప్పటికే రాహుల్ గాంధీకి మద్దతుగా సీతక్క, వీహెచ్ తదితరులు ప్రచారం మొదలు పెట్టారు. నేటి మధ్యాహ్నం మంత్రి జూపల్లి కృష్ణారావు వెళ్లనున్నారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి బ్రదర్స్ రేపు రాయ్ బరేలి వెళ్లనున్నారు. రాజ్యసభ ఎంపీలు రేణుక చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ సైతం రాయ్ బరేలికి వెళ్లనున్నారు. రాహుల్ గాంధీ కోసం ప్రచారం చేయడానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేలు బయల్దేరారు. తెలంగాణ ఎన్నికల్లో విజయానికి రాహుల్ గాంధీ కృషి చేశారు. ఇప్పుడు రాహుల్‌కి తెలంగాణ కాంగ్రెస్ నేతలు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామంటున్నారు.

## సీఎం పదవి నుంచి యోగి ఔట్..

లఖ్‌నవూ, మే 16: (తరణం బ్యూరో) సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు.గురువారం లఖ్‌నవూలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేజ్రీవాల్‌తోపాటు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆప్ నేత సంజయ్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను ప్రధాన మంత్రిని చేసేందుకు నరేంద్ర మోదీ ఓట్లు అడుగుతున్నారని ఆరోపించారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే.. రానున్న మూడు నెలల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ఆ పదవి నుంచి తొలగిస్తారన్నారు.అలాగే షెడ్యూల్ కులాలు, షెడ్యూల తెగలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తొలగిస్తారని స్పష్టం చేశారు. జూన్ 4వ తేదీన అంటే.. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని.. అనంతరం ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు.అయితే ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై దాడి ఘటనపై స్పందించాలని విలేకర్లు కోరగా.. ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్ నిరాకరించారు. కానీ విలేకర్ల అడిగిన ప్రశ్నపై ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ స్పందించారు. దేశంలో చాలా ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాటిపై ప్రధాని మోదీ స్పందించడం లేదన్నారు.అందులో మణిపూర్‌లో జరిగిన హింస కూడా ఉందన్నారు. అలాగే హాసన్ ఎంపీ, జేడీ(ఎస్) నేత ప్రజ్వల్ రేవణ్ణ అంశంపై కూడా ప్రధాని మోదీ మాట్లాడలేదని సంజయ్ సంగ్ గుర్తు చేశారు. అయితే ప్రజ్వల్ రేవణ్ణకు ఓటు వేయాలని ప్రధాని మోదీ కర్ణాటక ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారన్నారు.ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక



ఎన్నికల్లో కర్ణాటకలో బీజేపీ, జేడీ(ఎస్) కలిసి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే జూన్ 2వ తేదీన లొంగిపోవాల్సి ఉంటుందని తన జారీ చేసిన మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల్లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## షా కోసమే మోదీ ఓట్లడుగుతున్నారు..

**: కేజ్రీవాల్**



లఖ్‌నవూ: మే 16 (తరణం బ్యూరో) ప్రధాని మోదీ రిటైర్మెంట్ గురించి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారుకేంద్ర హెూంమంత్రి అమిత్‌షాను ప్రధానిని చేసేందుకు మోదీ ఓట్లడుగుతున్నారని చెప్పారు. యూపీ సీఎంగా యోగి ఆదిత్యనాథ్‌ను కూడా తొలగిస్తారని జోస్యం చెప్పారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. మనీలాండరింగ్ కేసులో విడుదలైన తర్వాత తొలిసారి కేజ్రీవాల్.. మోదీ రిటైర్మెంట్ గురించి ప్రస్తావించారు. దీన్ని అమిత్ షా ఖండించారు. అధికారంలోకి వస్తే మూడోసారి మోదీనే ప్రధానిగా కొనసాగుతారని చెప్పారు. మరో మూడు విడత ఎన్నికలు మిగిలిన ఉన్న వేళ దీని గురించి మరోసారి కేజ్రీవాల్ మాట్లాడారు.ప్రధానిపై పోటీ.. కమెడియన్ శ్యామ్ రంగీలాకు షాక్"యూపీ ప్రజలకు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. అమిత్ షాను ప్రధాన మంత్రిని చేసేందుకే మోదీ ఓట్లడుగుతున్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ 17 నాటికి ఆయనకు 75 ఏళ్లు నిండుతాయి. మళ్లీ గెలిస్తే తన వారసుడిగా అమిత్ షాను మోదీ కూర్చోబెడతారు. ఎందుకంటే ఈ నిబంధన పెట్టిందే ఆయన. కాబట్టే దీని గురించి ఎక్కడా మోదీ మాట్లాడడం లేదు. అంతే కాదు.. ఒకవేళ మూడోసారి భాజపా అధికారంలోకి వస్తే రెండు మూడు నెలల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను కూడా ఆ పదవి నుంచి తొలగిస్తారు. రాజ్యాంగాన్ని మార్చేసి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేస్తారు" అని కేజ్రీవాల్ అన్నారు.220 కూడా కష్టమే..భాజపా అనుకున్నట్లు ఆ పార్టీ మరోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి లేదని కేజ్రీవాల్ అన్నారు. జూన్ 4న అధికారంలోకి వచ్చేది ఇండియా కూటమేనని విశ్వాసం వ్యక్తంచేశారు. ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం చూస్తే.. భాజపాకు 220కు మించి సీట్లు రావని చెప్పారు. హరియాణా, దిల్లీ, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, యూపీ, బిహార్, ఝార ండ్, రాజస్థాన్‌లో ఆ పార్టీకి సీట్లు భారీగా తగ్గబోతున్నాయని చెప్పారు. అందుకే కేంద్రంలో భాజపా అధికారం చేపట్టడం కష్టమని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు

## ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే.. ఈడీ అరెస్టు చేయొద్దు:

### సుప్రీం కీలక తీర్పు

దిల్లీ: మే 16. (తరణం బ్యూరో)మనీలాండరింగ్ కేసు ల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు ప్రక్రియకు సంబంధించి సుప్రీం కోర్టు గురువారం కీలక ఉత్తర్వులు వెలువరించింది.మనీలాండరింగ్ ఫిర్యాదుపై ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత ఆ కేసులో నిందితుడిని ఈడీ అధికారులు అరెస్టు చేయకూడదని వెల్లడించింది. ఒకవేళ సదరు నిందితుడిని కస్టడీలోకి తీసుకోవాలంటే దర్యాప్తు సంస్థ ) ప్రత్యేక కోర్టు అనుమతి తీసుకోవాల్సిందేనని స్పష్టం చేసింది."పీఎంఎల్ఏ చట్టం సెక్షన్ 44 కింద దాఖలైన మనీలాండరింగ్ ఫిర్యాదులను ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే గనుక.. ఆ కేసుల్లో నిందితుడిగా చూపించిన వ్యక్తిని సెక్షన్ 19 కింద అరెస్టు చేసే అధికారం ఈడీకి ఉండదు. ఈ కేసులో ప్రత్యేక కోర్టు జారీ చేసిన సమన్లకు నిందితుడు న్యాయస్థానం ఎదుట హాజరైతే దాన్ని కస్టడీలో ఉన్నట్లుగా పరిగణించకూడదు. ఒకవేళ తదుపరి విచారణ కోసం ఆ వ్యక్తిని ఈడీ కస్టడీకి తీసుకోవాలనుకుంటే.. అప్పుడు దర్యాప్తు సంస్థ ప్రత్యేక కోర్టులో దరఖాస్తు చేసుకోవాలి. దీనిపై న్యాయస్థానం విచారణ జరుపుతుంది. ఈడీ కారణాలతో కోర్టు సంతృప్తి చెందితేనే కస్టోడియల్ విచారణకు అనుమతినిస్తుంది" అని సుప్రీంకోర్టు ధర్మాసనం



వెల్లడించిందిమనీలాండరింగ్ కేసుల్లో ఈడీ స్వాధీనం చేసుకున్న మెటీరియల్ ఆధారంగా ఓ వ్యక్తి నేరానికి పాల్పడ్డాడని దర్యాప్తు సంస్థ విశ్వసిస్తే అప్పుడు సెక్షన్ 19 కింద నిందితుడిని అరెస్టు చేసే అధికారం ఉంటుంది. అయితే, అరెస్టుకు గల కారణాలను ఈడీ సదరు వ్యక్తికి వీలైంతన త్వరగా తెలియజేయాల్సి ఉంటుంది

## సీఏఏపై అసత్య ప్రచారం.. ప్రతిపక్షాలపై మోదీ ఫైర్

లఖ్‌నవూ: మే 16 (తరణం బ్యూరో)సీఏఏ అమలు ప్రక్రియను వేగవంతం చేసిన కేంద్ర ప్రభుత్వం తొలి విడతలో 14 మందికి భారత పౌరసత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ చట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు.కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై ధ్వజమెత్తారు."భారత్‌కు వచ్చిన శరణార్థులకు సీఏఏ ద్వారా పౌరసత్వం కల్పించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. దేశ విభజన, ఇతర కారణాలతో దేశంలో చాలా ఏళ్లుగా శరణార్థులు ఇక్కడ జీవిస్తున్నారు. ఆ బాధితులకు కేంద్రం సీఏఏ ద్వారా పౌరస్వతం కల్పిస్తోంది. కానీ, ఎస్పీ, హస్తం పార్టీ ఈ చట్టంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి" అని ప్రధాని దుయ్యబట్టారు. యూపీలోని అజంగఢ్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.భారత మాజీ సైన్యాధికారి మృతిపై ఐరాస క్షమాపణలుఅలా ఎన్నటికీ జరగదు.."అధికారం సాధిస్తే సీఏఏను రద్దు చేసేందుకు ఇండియా కూటమి యోచిస్తోంది. కానీ, అది ఎన్నటికీ జరగదు. ఈ చట్టాన్ని తొలగించడం అసాధ్యం. వారంతా మోసగాళ్లు (ప్రతిపక్ష నేతలను ఉద్దేశిస్తూ).



మతోన్మాద మంటల్లో దేశం కాలిపోయేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు"అని మోదీ ప్రతిపక్షాలపై పరోక్షంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. కాగా.. సీఏఏ చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరమే భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనల్ని రూపొందించిన సంగతి తెలిసిందే. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి భారత్‌కు వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి.

# రాజంపేటలో క్షయ వ్యాధిగ్రస్తులకు టీకాలు




రాజంపేట.మే.16 (తరణం ప్రతినిధి)రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు క్షయ వ్యాధిగ్రస్తులకు టీకాలు వేసే కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాజంపేట మండలం ఆకేపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డాక్టర్ అశ్విని చంద్ర డాక్టర్ బ్రహ్మేంద్రల ఆధ్వర్యంలో సి హెచ్ ఓ రాజమ్మ ఆశా వర్కర్లు వారి సిబ్బంది క్షయ వ్యాధిగ్రస్తులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి టీకాలు వేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

## ఏపీ ప్రజలకు అలర్ట్.. రెండు రోజులపాటు పిడుగులతో కూడిన వర్షాలు.

లక్కిరెడ్డిపల్లి మే 16 తరణం విలేఖరివాతావరణ శాఖ ప్రజలను అలర్ట్ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ద్రోణి ప్రభావంతో వచ్చే రెండు రోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది.ముఖ్యంగా ఈరోజు (గురవారం) భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. మరో రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశంఆవర్తనం ఒకటి పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్లఎత్తులోఏర్పడిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.ఈసారి వర్షాలు కూడా త్వరగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రతీసారి ప్రతిసారి జూన్ 1వ తేదీన వచ్చే రుతుపవనాలు.. ఈసారి 10రోజులు ముందుగా రానున్నట్లు అధికారులు తెలిపారు.

## మర్రిచెట్టులక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం.



లక్కిరెడ్డిపల్లె మే 16 తరణం విలేఖరిఈ నెల 21 న కుర్నూతుల క్రాస్ రోడ్డు మర్రిచెట్టు వద్ద వెలసిన శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవమును అంగరంగ వైభవంగా నిర్వహించ తలపెట్టినట్లు ఆలయ అర్చకులు వెంకటనారాయణ శాస్త్రి, ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. బుధవారం లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమ లగ్నపత్రికను అర్చకులు సమక్షంలో నిర్వాహకులు రాయించారు. లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవమును నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల ప్రజలు , చౌటుపల్లి అనంతపురం గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. కళ్యాణం రోజున దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణతో పాటు స్వామివారి గ్రామోత్సవం అనంతరం, సాసవల చిన్నమ్మ కథను నిర్వహించి తలపెట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## నంది మండలంలో క్షయ వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తలు



పెండ్లి మరి, మే 15 (తరణం విలేకరి) నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని హెల్త్ అండ్ వెల్నెస్ నందు 18 సంవత్సరాలు పైబడిన వారికి క్షయ వ్యాధి నివారణ కొరకు ముందు జాగ్రత్తగా మొదటి విడతలో భాగంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు పొగ తాగే వారికి గతంలో టీవీ వచ్చినవారికి బియ్యం బి 18 సంవత్సరాల కంటే తక్కువ ఉన్నవారికి అలాగే 60 సంవత్సరాలు పైబడిన వారికి అడల్ట్ బి సి జి వ్యాక్సిన్ వేయబడునమైనది చౌటుపల్లి గ్రామంలో అడల్ట్ వ్యాక్సిజన్ గురించి దాని యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు సూపర్వైజర్ డి రవీంద్రనాథ్ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సరోజిని సిహెచ్ఓ లక్ష్మి జ్యోతి ఏఎన్ఎం శకుంతల లక్ష్మీదేవి శాంతమ్మ వెంకటలక్ష్మి ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎం లను గట్టి బందోబస్తు నడుమ రాయలసీమ యూనివర్సిటీలో భద్రపరిచాంలి

### మూడంచెల భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు నిత్యం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన

కర్నూలు, మే 16 తరణం బ్యూరో 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను గట్టి బందోబస్తు నడుమ పకడ్బందీగా రాయలసీమ యూనివర్సిటీలో మూడంచెల భద్రతతో భద్రపరచడంతో పాటు నిత్యం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం రాయలసీమ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ బ్లాక్, లైఫ్ సైన్స్ బ్లాక్, లైబ్రరీ బ్లాక్ లలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించిన ఈవీఎం లను జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారీఖ్ అలీ,పంకజ్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన స్ట్రాంగ్ రూమ్ ల్లో భద్రపరచి సీల్ వేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 13 వ తేది పోలింగ్ ప్రక్రియ పూర్తైన అనంతరం 8 నియోజకవర్గాల ఈవిఎంలను రాయలసీమ యూనివర్సిటీలోని రిసెప్షన్ సెంటర్ కు తీసుకొని రావడం జరిగిందని, తదనంతరం 8 అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించి వచ్చిన ఈవిఎంలు అన్నిటిని జాగ్రత్తగా సంబంధిత స్ట్రాంగ్ రూమ్ లలో కేంద్ర బలగాల గట్టి బందోబస్తు నడుమ పకడ్బందీగా భద్రపరచడం జరిగిందన్నారు. కర్నూలు, ఆదోని అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను లైఫ్ సైన్స్ బ్లాక్ లో భద్రపరచడం జరిగిందన్నారు.. కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆలూరు, పాణ్యం అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను ఇంజనీరింగ్ బ్లాక్ లో భద్రపరచడం జరిగిందన్నారు..మంత్రాలయం, పత్తికొండ అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను లైబ్రరీ బ్లాక్ లో భద్రపరచడం జరిగిందన్నారు..కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను జనరల్ అబ్జర్వర్ జాఫర్, జిల్లా కలెక్టర్ డా జి.సృజన పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు.ఆలూరు, పత్తికొండ, ఆదోని అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను జనరల్ అబ్జర్వర్ మీర్ తారీఖ్ అలీ, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు.పాణ్యం అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను జనరల్ అబ్జర్వర్ పంకజ్ కుమార్, జాయింట్ కలెక్టర్, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు.స్ట్రాంగ్ రూములలో భద్రపరచిన ఈవీఎం లకు మూడంచెల భద్రతతో ఏర్పాట్లు చేయడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.. కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారిఖ్ అలీ, పంకజ్ కుమార్, పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# నేడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్ర సుదినం

### - భగవంతుని సేవలో భక్తులు, భక్తుల సేవలో అధికారులు





బ్రహ్మంగారిమఠం, మే 16(తరణం విలేఖరి) :జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నడయాడిన ప్రాంతమైన బ్రహ్మంగారి మఠం నందు వైశాఖ శుద్ధ దశమి శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్ర సుదినము శుక్రవారం కావడంతో వేలాది మంది భక్తులు దర్శించుకొని వేలాదిమంది భక్తాదులు దర్శించుకుని తరించాలని దేవాదాయ శాఖ ఏసీ, మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పేర్కొన్నారు. 14 మంగళవారం నుండి 19 ఆదివారం వరకు 6 రోజుల పాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సన్మార్గంలో నడిపించదానికే మానవులకు జ్ఞాన బోధన చేసి సన్మార్గంలో నడిపించడం కోసం వీరబ్రహ్మేంద్ర స్వామి విష్ణువుగా అవతరించారనేది భక్తుల గొప్ప నమ్మకం. వారు విశ్వబ్రాహ్మణ దంపతులైన ప్రకృతాంబ, పరిపూర్ణాచార్యులకు ఉత్తరప్రదేశ్ లోని సరస్వతీనది తీరంలో క్రీ.శ. 1608 లో జన్మించారు. అక్కడే తల్లిదండ్రులను కోల్పోయిన వారు ఆత్రి మహాముని ఆశ్రమంలో శిష్యుడిగా ఉంటూ కర్ణాటక రాష్ట్రం పాపాగ్నిమఠం ప్రస్తుతం చిక్ బళ్ళాపూర్ జిల్లా లోని (కలవారహళ్లిలో వుంది) ఆ దేవాలయ మఠాధిపతులు వీరబోజాయాచార్య, వీరపాపమాంబ దంపతులు ఆయనను దత్తత తీసుకున్నారు. తనకు 8 వ సంవత్సరం రాగానే వారు మరణించిన తదుపరి లోక సంచార నిమిత్తం బయలుదేరి పుణ్యక్షేత్రాలు సంచరిస్తూ నంద్యాల జిల్లా బనగాన పల్లెకు చేరుకుని అక్కడున్న గరిమిరెడ్డి అచ్చమ్మ ఇంటిలో గోపాలుడిగా ఉంటూ సమీపంలోని రవ్వల కొండలోని గుహలో కాలజ్ఞాన రచనలు రాసేవారు. అలాంటి భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞాన రచనలతో జనులను జాగృతి పరుస్తూ బ్రహ్మంగారి మఠం చేరుకున్నారు. అక్కడే ఉంటూ పెద్ద కొమర్ల చెందిన గోవిందమాంబను వివాహం చేసుకొగా వారికి ఐదుగురు పుత్రులు, ఒక పుత్రిక సంతానము కలిగిరి. బ్రహ్మంగారికి 85 సంవత్సరాలు గడిచిన తర్వాత 1693 నకు సరియగు శ్రీముఖ నామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమినాడు బ్రహ్మంగారి మఠం నందు సజీవ సమాధి నిష్ట వహించారు. నాటి నుండి జగత్ కళ్యాణం కోసం యోగ నిద్రా ముద్రితులై భక్తాదుల నీరాజనాలు స్వీకరిస్తున్నారు. ఈ ఏడాది నిర్వహించే 331 వ బ్రహ్మంగారి ఆరాధన గురుపూజ మహోత్సవాలకు మఠం యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఈ ఉత్సవాలు తిలకించడానికి దేశంలోని వివిధ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలతో పాటు ఒడిషా రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిమంది తరలి రావడం విశేషం. ఈ పరిసర ప్రాంతాలు ఎంతోమంది యోగులకు, అవధూతలకు, మహనీయులకు నిలయమై విరాజిల్లుతుంది. మఠంలోని దర్శనీయ ప్రాంతాలు స్వామి నివాసం, రచ్చబండ, ఈశ్వరీదేవి మఠం, కక్కయ్య మఠం, పోలేరమ్మ గుడి, పురాతన రామాలయం, అచలానంద ఆశ్రమం, బ్రహ్మంగారి ప్రియ శిష్యుడైన సిద్దయ్యగారి మఠం, ఈశ్వరీ దేవి గృహ, బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు, అవధూత నారాయణ స్వామి మఠం తోపాటు పలు పుణ్యక్షేత్రాలు కొలువుతీరి ఉన్నాయి. మఠం యాజమాన్యం దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు ప్రత్యేక దర్శనంతో పాటు విశ్రాంతి గదులు, లగేజీ భద్రపరచు గదులు, మంచినీటి సౌకర్యం, నిత్య అన్నదానం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేడ్లతో క్యూలైన్ సౌకర్యం భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక యస్ఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. భగవంతుని సేవలో భక్తులు, భక్తుల సేవలో వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొంటున్నారు. ఆరాధన సందర్భంగా కుల మతాలకు అతీతంగా అన్ని అన్నదాన సత్రాల వద్ద అన్నదానము నిర్వహించనున్నారు. ఈ అవకాశము దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు సద్వినియోగం చేసుకోగలరు. 15 న ఉదయం 10 గంటలకు ఉత్సవం, రాత్రి 10 గంలకు మాడవీధుల గుండా గజవాహనోత్సవంలో బ్రహ్మంగారు ఊరేగింపు. గురువారం నరనంది ఉత్సవము, ఉత్సవాలకు వచ్చే భక్తులకు బద్వేలు, మైదుకూరు, గిద్దలూరు, పోరుమామిళ్ల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు.

# భక్తి శ్రద్ధ ల మధ్య కొనసాగుతున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు వారి ఆరాధన మహోత్సవాలు.

### నాగదేవతల ఆరాధన, హెూమము లో పాల్గొన్న భక్తులు.

మదనపల్లి మే 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం కదిరి రోడ్డు నందు వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు వారి ఆలయం లో భక్తి శ్రద్ధ ల మధ్య ఆరాధన మహోత్సవాలు కొనసాగు తున్నాయి. గురువారం ఆలయం లో ఉదయం సుప్రభాత సేవ, నాగదేవతల ఆరాధన, పంచామృతాభిషేకం, హెూమము, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, సాయత్రం షాడ శోప చార పూజ లు జరిగాయి. ఆలయ అధ్యక్షులు పి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నవయుగ స్వర్ణకార సంఘం మరియు విశ్వకర్మ సంఘం అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పర్యవేక్షణలో మహోత్సవ వేడుకలు కొనసాగుతూ ఉన్నాయి. దుష్ట శిక్షణ శిష్ట రక్షణార్థం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు 1608 సంవత్సరంలో కార్తీక మాస శుద్ధ ద్వాదశి పర్వదినాన జన్మించారని వివరించారు. స్వామి వారు కాలజ్ఞానంలో చెప్పిన విధంగా అనేక సంఘటనలు ప్రత్యక్ష నిదర్శనంగా జరుగుతున్నా యన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వి. వీర బ్రహ్మాచార్యులు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన ప్రారంభమైన ఆరాధన మహోత్సవాలు 18వ తేదీ వరకు కొనసాగ నున్నాయని చెప్పారు. పెద్ద ఎత్తున భక్తులు పుర ప్రజలు పాల్గొని స్వామి వారి కృపా కటాక్షానికి పాత్రులై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.అలాగే నేడు ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి పంచామృతా భిషేకము, ఆరాధన మహోత్సవం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా మధ్యాహ్నం



అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని కావున అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. అలాగే సాయంత్రం దీపారాధన, షాడ శోప చార పూజ జరగనున్నాయని తెలిపారు. డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కొనసాగే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాలలో ఈ ఏడాది శ్రీ గాయత్రి విశ్వకర్మ నవగ్రహ, నాగదేవత మూర్తులను ప్రతిష్టించి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు జరిగే కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వరూపాచారి, విశ్వేశ్వర ఆచారి, ఆదినారాయణ అచారి, చిన్నఅచారి, బ్రహ్మయ్య అచారి, మరియు భక్తులు పాల్గొన్నారు.

# వయోజన టి.బి.టీకాల కేంద్రాలను తనిఖీ చేసిన డి.పిఎమ్.ఓ

**డాక్టర్ రియాజ్బెగ్**




రాయచోటి మే16 తరణం ప్రతినిధి వయోజన టి.బి.(క్షయ)టీకాల కేంద్రాలను అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి( డి.పి.ఎమ్.ఓ).డాక్టర్ రియాజ్బెగ్ డి.ఎన్.ఎమ్.ఓ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డితో కలసి తనిఖీ చేశారు. రాయచోటి అర్బన్ పరిధిలోని కొత్తపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రంలో మరియు దేవలం పల్లి పి.హెచ్.సి పరిధిలోని కోరునుచల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో నిర్వహిస్తున్న వయోజన క్షయ టీకాల పంపిణీ ని పరిశీలించారు. చెక్లిస్ట్ ప్రకారం టీకాల కేంద్రంలో ప్రోటోకాల్ ప్రకారం ఉండవలసిన ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అని వెరిఫై



చేశారు. లబ్ధిదారులకు ఈ టి.బి.వ్యాక్సిన్ ఎందుకు ఇస్తున్నాము,ఈ వ్యాక్సిన్ వల్ల ఏ జబ్బును నివారణ చేయచ్చు,ఫాలో అప్ ఎప్పుడెప్పుడు చేసుకోవాలి,ఒకవేళ ఏమైనా వ్యాక్సిన్ వల్ల ప్రతికూల పరిస్థితి ఏర్పడితే ఎవరిని,ఎప్పుడు సంప్రదించాలి అనే 4 మెసేజెస్ తప్పనిసరి గా చెప్పాలని సిబ్బంది ని ఆదేశించారు. ప్రతీ గురువారం బి.సి.జి టీకా దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఇప్పటికే ఈ టీకాకు అర్హులైన వారిని హెడ్ కౌంట్ సర్వే చేసి గుర్తించడం జరిగింది అనీ వారందరిని ప్రోత్సాహించి టీకాలు వేసి టి.బి.ముక్త్ భారత్ సాధన లక్ష్యం సాధించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో యూ.పి.హెచ్.సి వైద్యులు, దేవలం పల్లి పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టులో గంగమ్మ జాతరకు చాటింపు.

## ఈనెల 28, 29 న జాతరకు ఏర్పాట్లు.





మదనపల్లి మే 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కోరిన భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధి కెక్కిన కోర్టులో గంగమ్మ జాతర ఈనెల 28, 29 న తేదీన నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ మార్పురి చిన్న రెడ్డప్ప, ఉపాధ్యక్షులు పెరవలి వేణుగోపాల్, గౌరవాధ్యక్షులు, ప్రత్యేక ఆహ్వానితులు జోలెపాలెం భవాని ప్రసాద్, ట్రెజరర్లు రాటకొండ రంగస్వామి నాయుడు, కరుణాకర్, కార్యదర్శి మార్పురి ప్రభాకర్ నాయుడు, మార్పురి విక్కి, మార్పురి మహేష్, జోలపాలెం దేవేంద్ర, బి.టి.శ్రీనివాసులు సంయుక్తంగా తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అమ్మవారికి ఉదయం అభిషేకాల, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జాతర చాటింపు వేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 28, 29 న ఘనంగా జాతర నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. ఈనెల 28 న రాత్రి తిరుణాల 29 న పగలు తిరుణాల జరుగుతుందని వెల్లడించారు. జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# 19వ తేదిన శ్రీ లక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం.

**ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ.**

మదనపల్లి మే 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )మదనపల్లె మండలం చిప్పిలి గ్రామము చిట్టి అన్నవరములో వెలసిన శ్రీ త్రిమూర్త్యాత్మక అనంత లక్ష్మీ సమేత శ్రీ సత్య నారాయణ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 11.20 నుండి 11.45 గంటల మధ్యన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటల కు విష్ణు పంచాయతన దేవుళ్ల కు, అమ్మవారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, నూతన వస్త్రధారణ, 9 గంటలకు స్వామి వారి కల్యాణం సందర్భంగా కలశ స్థాపన, నవగ్రహా 10 గంటలకు మహా గణపతి హెూమం, పూర్ణాహుతి కార్యక్రమం,అనంతరం కళ్యాణ సభా మంటపం నందు స్వామి వారి కళ్యాణోత్సవము జరుగుతుందని తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం, తదనంతరం భోజనవసతి ఏర్పాటు చేశామన్నారు. వేడుకల్లో పాల్గొనే భక్తులకు స్వామి వారి కృపా కరుణ కటాక్ష వీక్షణాలు పుష్కలంగా ఎల్లప్పుడూ అందరిపై కురవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయ పాలక మండలి అధ్యక్షుడు కంచేపల్లి అమరనాథ్, ఆలయ ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ, కోశాధికారి విరూపాక్షం దివాకర్, ధర్మకర్తల మండలి సభ్యులు మహేశ్వరుల శివశంకర్, మునిగోటి శ్రీనివాస శర్మ, ఎం. ఆర్. ఎన్. పీ. కుమార్, అక్షింతల కుమారస్వామి, ఆలూరు గౌరీ శంకర్, సభ్యులు ధర్మాధిపతి



నాగభూషణరావు, అన్నసాగరం రవీ, వీ. కే. చంద్రశేఖర్, అప్పలభట్ల ఆదినారాయణ శాస్త్రి, కాటేపల్లి భాస్కర రావు, కొటికే సుదర్శన రావు, పురోహితం సాయినాథ చక్రవర్తి, యు. టీ. ఐ. కాళేశ్వరం మధుసూధన రావు, కోదండరాం, ఎల్లప్ప పాల్గొన్నారు.

# హెల్త్ క్లినిక్ ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ డి ఎం హెచ్ ఓ



సిద్ధవటం మే16(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) బొగ్గుడి వారి పల్లి హెల్త్ క్లినిక్ నందు జరుగుతున్న వ్యాక్సినేషన్ గురువారం అదనపు డిఎంహెచ్వో డాక్టర్ రవిబాబు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ శివకుమార్, పబ్లిక్ హెల్త్ నర్స్ కాంతామని, ఎం పి హెచ్ ఈ ఓ పి నాగవల్లి, ఎం పి హెచ్ ఎస్ ఎం రమణయ్య, ఎం పి హెచ్ ఎస్, జ్యోతికల, ఆశ వర్కర్లు పాల్గొన్నారు అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ క్షయ రోగులకు, చక్కెర వ్యాధి పేషెంట్లకు రోగ నిరోధక శక్తి పెంచడానికి అలర్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ మే 16 తేదీ నుండి మండల పరిధిలోని హెల్త్ క్లినిక్ లో ప్రతి గురువారం వాక్సినేషన్ టీకాలు వేస్తారని ఈ ప్రోగ్రాం,3 నెలపాటు మండల పరిధిలో జరుగుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ రవి బాబు తెలియజేశారు ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని షుగర్ పేషెంట్లు రోగ నిరోధక శక్తి పెంచుకోవడానికి ఈ వ్యాక్సినేషన్ పనిచేస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు

# మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు ఇంటిపై గుర్తుతెలియని వ్యక్తుల దాడి

అన్నమయ్య మే 16 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డులోని లక్ష్మీపురం లో గల రాష్ట్ర బీసీ నాయకులు,నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు ఇంటిపై బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు.వండాడి వెంకటేశ్వర్లు ఇంటిలో లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కొంతమంది ఇంటిలోకి చొరబడి జీపు అద్దాలతో పాటు ఇంట్లోనే వస్తువులను,కుర్చీలను ధ్వంసం చేసి పరారయ్యారు.విషయం తెలుసుకున్న డీఎస్పీ రామచంద్ర రావుతో పాటు అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు నివాసానికి చేరుకుని జరిగిన సంఘటనపై అరాతీశారు.అక్కడ జరిగిన పరిస్థితిని సమీక్షించి వెంకటేశ్వర్లు నివాసంలోని సిసి పుటేజి కు సంబంధించిన డివిఆర్ ను స్వాధీనం చేసుకుని విచారిస్తున్నారు.అయితే దాడికి పాల్పడిన వారు ఎవరనే విషయం ఇంకా తెలియలేదు.ఈ విషయమై వండాడి వెంకటేశ్వర్లును విచారిస్తే తెలుగుదేశం




పార్టీకి చెందిన కొంతమంది రౌడీముఖలు తాను ఇంట్లో లేని సమయంలో దౌడ్డిదారిన ఇంట్లోకి వచ్చి వస్తువులను పగలగొట్టి వెళ్లినట్లు తెలుస్తోందని చెప్పారు.





పెండ్లి మరి, మే,16(తరణం విలేకరి) పెండ్లి మరి మండల బిజెపి మండలఅధ్యక్షుడు చెన్నారెడ్డి గురువారం రోజున జమ్మలమడుగు నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డిని అలాగే తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డిని దేవగుడిలోని తన నివాసంలో కలవడం జరిగింది వీరి వెంట జిల్లా ఉపాధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి అలాగే పెండ్లి మరి తెలుగుదేశం అభిమానులు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# సమాజ భాగస్వామ్యం తోనే డెంగీ నివారణ సాధ్యం.

**డాక్టర్ శ్రీవిద్య**




రాయచోటి మే16 తరణం ప్రతినిధి సమాజ భాగస్వామ్యం తోనే డెంగీ నివారణ సాధ్యమని చింతపర్తి పి.హెచ్.సి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా పి.హెచ్. సి సిబ్బంది తో ర్యాలీ నిర్వహించారు. మరియు సచివాలయములలో అవగాహన సమావేశా లు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి.ఇంటి లోని కిటికీలకు మెష్ ఏర్పాటు చేసుకోవడం వల్ల దోమ కాటు నుండి రక్షణ పొందవచ్చు అన్నారు.వారానికి



ఒకసారి డ్రై డేగా పాటించి వాడకంలో ఉన్న నీటిని నిలువ ఉంచుకున్న పాత్రలు పంపులు మొదలగు వాటిలో నిల్వ ఉన్న నీటిని తొలగించి ఆరబెట్టి తిరిగి నీటిని నింపుకొని వాడుకోవాలని,వారానికి మించి నిల్వ ఉన్న నీటిలో ఈడిష్ ఈజిప్టై అనే దోమ వృద్ధిచెంది పగటిపూట కుట్టుటడం వల్ల డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి డ్రై డేని పాటించాలని నివాస పరసరాలలో కూడా ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి వైద్య సిబ్బంది,పంచాయతీ సిబ్బందికి సహహరించాలని కోరారు.ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,మలేరియా సబ్ యూనిట్ అధికారి ముజీబ్, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, ఎల్.టి సురేష్ మరియు ఏ. ఎన్. ఎమ్ లు,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

17.05_Thur-Tharanam 1-8.qxd 5/16/2024 9:09 PM Page 4



# మదనపల్లి లో అస్త వ్యస్తంగా తయారైన ట్రాఫిక్.

**ఇబ్బందుల్లో వాహన వినియోగదారులు.**
**నిత్యం ట్రాఫిక్ చిక్కుల్లో విలువలాడుతున్న పుర ప్రజలు.**
**రోజు రోజు కి క్లిష్టంగా మారుతున్న పట్టణ ప్రయాణం.**
**రోడ్లు కి ఇరువైపులా పెరిగిపోతున్న పుట్ పాత్ వ్యాపారాలు.**



మదనపల్లి మే 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం లో రోజు రోజు కి ట్రాఫిక్ సమస్య అస్త వ్యస్తంగా తయారౌతొంది. పట్టణ లో రోడ్లు కి ఇరువైపులా పుట్ పాత్ వ్యాపారాలు పెరిగి పోవడం తో వాహనాలు రాక పోకలు సజావుగా సాగిపోవడానికి అడ్డంకిగా మారుతొంది. దింతో వాహన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణం లో ఒక చివరి నుండి మరో చివరి కి వెళ్లాలంటే సుమారు 45 నిముషాలకు పైగానే సమయం పడుతోంది. దీని వలన దూర ప్రయాణం చేసే వారి కి అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయి. పుర ప్రజలకు ట్రాఫిక్ చిక్కులు నిత్య కృత్యం గా తయారైయ్యాయి. రోజు రోజు కి పెరిగి పోతున్న వాహనాలతో పట్టణ ప్రయాణం క్లిష్టంగా మారుతుండటం తో పుర ప్రజలు, వాహన వినియోగదారుల్లో తీవ్ర అసహనం వ్యక్తం అవుతొంది. ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ కోరవడటం వల్లే ట్రాఫిక్ ఇబ్బందులు మరింత సమస్యత్మకంగా మారాయని ఆరోపణలు వినబడు తున్నాయి. పట్టణ ప్రధాన మార్గాలకు ఇరువైపులా వ్యాపారస్తులు పుట్ పాత్ ల పైకి రావడం, కొనుగోలు దారులకు వాహనాల పార్కింగ్ కు సరైన స్థలాలు లేక పోవడం, ట్రాఫిక్ నిబంధనలు అటకెక్కడం తో పాటు ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశాలు లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. పాలకులు అధికారుల సమన్వయ లోపం, ప్రజల పాలిట శాపం గా మారిందని పుర ప్రజలు పెదవి విరుస్తున్నారు. గతంలో అమలు చేసిన వన్వే మార్గాలను తిరిగి పునరుద్ధరించడం, ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వాహనాల పార్కింగ్ అనువైన ప్రదేశాలు గుర్తించడం, వాహన వినియోగదారులు నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవడం, రోడ్లకు ఇరువైపుల ఆక్రమణలు తొలగించడం వంటి చర్యలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అంతే కాకుండా కడప బెంగుళూరు మీదుగా వెళ్లే వాహనాలు పట్టణం లోనికి రాకుండ బైపాస్ రోడ్డు ను ఏర్పాటు చేయడం తో పాటు గతంలో పాలకులు ఇచ్చిన హామీ మేరకు రింగ్ రోడ్డును ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలనే డిమాండ్ గట్టిగా వినపడుతోంది.

# మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు ఇంటిపై జరిగిన దాడికి మాకు ఎటువంటి సంబంధం లేదు...

**టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి గృహనిర్బంధం**
**బీసీలతో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ బీసీలపై దాడులు చేయరు...**
**గత ఇరవై సంవత్సరాలుగా భూ దందాలు, ఎర్రచందనం, స్మగ్లింగ్, లలో ప్రమేయం ఉన్న వ్యక్తి వండాడి వెంకటేశ్వర్లు...**
**ఓటమి భయంతోనే టిడిపి కార్యకర్తలపై దాడులు చేస్తున్న వైసిపి నేతలు...**
**సి ఐ స్థాయి వ్యక్తిని అడ్డుపెట్టుకొని టీ డీ పి ఏజెంట్లను బెదిరించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి...**
**రాజకీయ లబ్ధి కోసం హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేస్తున్న వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి...పోలీసులు,ఎన్నికల వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉంది...**
**టిడిపి. కార్యకర్తలు నాయకులు అభిమానులు సహనం పాటించండి...**
**వండాడి వెంకటేశ్వర్ల, వైసీపీ నాయకుల ద్వారా నష్టపోయిన ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తాం...**
**మీడియా సమావేశంలో మండిపల్లిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి...**





అన్నమయ్య మే 16( తరణం బ్యూరో)అధికారాన్ని అడ్డుపెట్టుకొని నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో అలజడులు సృష్టించింది వైకాపా నేతలే అనిరాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో సమావేశంలో తెలిపారు.రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు ఇంటిపై జరిగిన దాడికి మాకు ఎటువంటి సంబంధం లేదన్నారు అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం మండలం బోరెడ్డిగారి పల్లెలోని తన స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాల కాలంగా భూ దందాలు, ఎర్రచందనం, డ్రగ్స్, స్మగ్లింగ్, వ్యావహారాలలో ప్రమేయం ఉన్న వ్యక్తి వండాడి వెంకటేశ్వర్లన్నారు. ఆయన ద్వారా నష్టపోయిన వారు వారి గృహం పై దాడికి పాల్పడితే ఆ నిందను మాపై మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సంవత్సర కాలం క్రితం తన కుమార్తె వివాహం జరిగితే మొన్న జరిగిన ఎన్నికలలో తమ పరిధిలోని మహిళలకు చీరలు పంచిన వ్యక్తి వెంకటేశ్వర్లు అని ఎద్దేవా చేశారు. బీసీలతో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ బీసీలపై ఎన్నడూ దాడులు చేయరు అని గుర్తుచేశారు. ఓటమి భయంతోనే పోలీసుల సమక్షంలోనే టిడిపి ఏజెంట్లపై వైసిపి శ్రేణులు దాడులు జరిపారు అన్నారు.సి ఐ స్థాయి వ్యక్తిని అడ్డుపెట్టుకొని తెలుగుదేశం సానుభూతిపరులు, ఏజెంట్ల పై స్థానిక వైసిపి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి దాడులు చేయించారన్నారు.15సంవత్సరాలు రాయచోటి ప్రజలను మోసం చేస్తూ కేవలం తన రాజకీయ లబ్ధి కోసం అన్నదమ్ముల లాంటి హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేస్తున్న వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి అని విమర్శించారు.వైసీపీ నాయకుల తమ సొంత మండలాలలోని ప్రతి బూతులో పూర్తిస్థాయిలో టిడిపి ఏజెంట్ నియమించడం వైసీపీ శ్రేణులు జీర్ణించుకోలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. శ్రీకాంత్ రెడ్డి, తన అనుచరుల కారణంగా చాలా మంది టిడిపి కార్యకర్తలు మానసికంగా,ఆర్థికంగా,శారీరకంగా హింసకుగురైయ్యారన్నారు. పోలీసులు,ఎన్నికల వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని మేము న్యాయపరంగా పోరాడుతాం అని మండిపల్లి అన్నారు.రానున్నవి మంచి రోజులని కార్యకర్తలు,నాయకులు అభిమానులు సహనం పాటించాలన్నారు.రాష్ట్రంలో, రాయచోటిలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే నని వైసిపి నేతలు,వండాడి వెంకటేశ్వర్ల ద్వారా నష్టపోయిన ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



# కూటమి పిట్టలదొర చంద్రబాబు అధికారంలోకి వస్తారని పగటి కలలు కంటున్నారు

**గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్**



రాజంపేట.మే.16 (తరణం ప్రతినిధి) రాజంపేట, రైల్వే కోడూరు శాసనసభ అభ్యర్థులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ని, కొరముట్ల శ్రీనివాసులుని కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన గల్ఫ్ ప్రవాసాంధ్రులు. ఈ సందర్భంగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్, గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు మాట్లాడుతూ అన్నమయ్య, వై.యస్.ఆర్. జిల్లాల 2 ఎంపీ స్థానాలు, 14 శాసన సభ్యుల స్థానాలను భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని,రాష్ట్రంలో 135 అసెంబ్లీ స్థానాలతో జగనన్న రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమన్నారు. రాజంపేట వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలో పదవులు పొంది తల్లి పాలు తాగి తల్లి రొమ్మును కాలితో తన్నినట్లు పార్లమెంట్ శాసనసభ అభ్యర్థి అపజయం కోసం శతవిధాలా ప్రయత్నించారనీ, కానీ రాజంపేట జగనన్న నాయకత్వానికి బల పరిచి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడం జరిగిందని తెలిపారు. కువైట్ కో కన్వీనర్లు రమణ యాదవ్, మర్రి కళ్యాణ్ మాట్లాడుతూ ఎవరైతే పార్టీలో పదవులు పొంది ఆఖరి నిమిషంలో తెలుగుదేశం పార్టీలో చేరారో వారినెవ్వరిని పార్టీలోకి ఎట్టి పరిస్దితుల్లో తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. అమర్నాథ్ రెడ్డి , శ్రీనివాసులు మాట్లాడుతూ గల్ఫ్ నుంచి వచ్చి పార్టీ అభ్యర్థుల విజయం కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా కువైట్ నుంచి ఎక్కువ మంది వచ్చారనీ ఇలియాస్, బాలిరెడ్డి వారి గ్రూప్ కు అభినందనలు పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎన్ ఆర్ టి ఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ షేక్ జాఫర్ అలీ, కువైట్ కమిటీ సభ్యులు షేక్ యాసిన్, అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జీలుగలు పంపిణి పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకు లు.

కమలాపురం మే 16(తరుణం విలేఖరీ) కమలాపురం మండలంలోని గంగవరం గ్రామం లోపచ్చి రొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారంసహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.వి. నరసింహారెడ్డి పరిశీలించడం జరిగింది. అలాగే వరి సాగు చేయు రైతులకు వ్యవసాయ శాఖ వారు రైతులకు ఇలా తెలియజేశారు. కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని కమలాపురం మండలానికి 50 క్వింటాళ్ల జీలుగల విత్తనాలు 4 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలు, వల్లూరు మండలంకు 150 క్వింటాళ్ల జీలగలు,వీరాపునాయిన పల్లె మండలానికి 20 క్వింటాళ్ల జిలుగలు 4 క్వింటాళ్ల పిల్లి పెసలు, ఎర్రగుంట్ల మండలానికి 35 క్వింటాళ్ల జిలుగలు మంజూరు అయినవి. కావలసిన రైతులు మీ దగ్గరలోని రైతు భరోసా కేంద్రం కు సంప్రదించి మీ పట్టాదారు పాసుబుక్కు ఆధార్ కార్డు మొబైల్ ఫోన్ తీసుకెళ్లి బయోమెట్రిక్ ద్వారా జీలుగలు పొందగలరు. జీలుగలు క్వింటాల్ పూర్తి ధర 8800 /- ప్రభుత్వ రాయితీ 4400/-( 50% సబ్సిడీ ) రైతు వాటా 4400 /- ఎకరాకు 10 కేజీల బ్యాగు ఒకటి చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు 5 బ్యాగులు 50 కేజీలు జీలుగలు ఇవ్వడం జరుగుతుంది. అలాగే పిల్లి పెసలు క్వింటాల్ పూర్తి ధర 13400/- ప్రభుత్వం రాయితీ 6700/-(50% సబ్సిడీ ) రైతు వాటా 6700/- ఎకరానికి 8 కేజీల బ్యాగు ఒకటి చొప్పున గరిష్టంగా 5 ఎకరాల వరకు 5 బ్యాగులు 40 కేజీలు ఇవ్వడం. కావలసిన రైతులు మీ దగ్గరలోని రైతు భరోసా ను సంప్రదించగలరు. అలాగే జీలుగులు సాగు చేసుకోవడం వలన నేల యొక్క సేంద్రియ కార్బనము పెరుగుతుంది. నేలకు నత్రజని ,భాస్వరం



పొటాష్,మరియు సూక్ష్మ పోషకాలు అందచేయడం జరుగుతుంది. నేల గుళ్ళ బారి మురుగు నీరు పోవడానికి దోహద పడుతుంది. జీలుగ వలన చౌడు భూములలో చౌడు విరిగిపోతుంది.కావున రైతులు తప్పని సరిగా పచ్చి రొట్ట ఎరువులను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి పి. దస్తగిరి, గ్రామ వ్యవసాయ సహాయకులు యస్. వెంకటకృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు

# విశాఖపట్నం పోర్టు సరికొత్త రికార్డు

**45 రోజుల్లో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా**

(విశాఖపట్నం.మే 16,తరణం (ప్రతినిధి)విశాఖపట్నం పోర్టు అథారిటీ పది మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును కేవలం 45 రోజుల్లోనే రవాణా చేయడం ద్వారా 2024-2025 ఆర్థిక సంబత్సరంలో మరో కొత్త రికార్డ్ నెలకొల్పింది.గత ఆర్థిక సంవత్సరం 2023-24లో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును 47 రోజుల్లో చేసిన రవాణాయే ఇప్పటి వరకు రికార్డా ఉండేది. ప్రస్తుతం పోర్ట్ ఈ రికార్డ్ను తిరగ రాసింది.ఈ వివరాలను పోర్ట్ కార్యదర్శి శ్రీ టి వేణుగోపాల్ మీడియాకు అందజేశారు.ఈ ఘనతను సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ మేనేజర్ జీఆర్వి ప్రసాదరావు, సిబ్బందిని పోర్ట్ చైర్ పర్సన్ డా.ఎం. అంగముత్తు ప్రశంసించారు. ఈ ఆర్థిక



సంవత్సరంలో పోర్ట్ 90 మిలియన్ మెట్రిక్ టన్నుల రికార్డ్ సరుకు రవాణాను సాధించడంలో కృషి చేయాలని ఆకాంక్షించారు.

17.05_Thur-Tharanam 1-8.qxd 5/16/2024 9:09 PM Page 5



# రైస్ మిలర్స్ కస్టమ్స్ చెల్లించకుంటే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్

నిర్మల్ మే 16(తరణం బ్యూరో ) సకాలంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా పూర్తిచేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మిల్లర్లను హెచ్చరించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లు, సీఎంఆర్ సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మిల్లరు నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ సరఫరా పూర్తిచేయాలి ఆదేశించారు. నిబంధనలపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మిల్లుల వారీగా లక్ష్యం, పూర్తిచేసిన సరఫరా, నిల్వ ఉన్న ధాన్యం వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు ప్రతీ రోజు క్షేత్ర స్థాయిలో మిల్లులను తనిఖీ చేసి సీఎంఆర్ ప్రక్రియ తీరు, మిల్లులో ధాన్యం నిల్వ, సామర్థ్యం, మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం, అన్ లోడింగ్ తదితర అంశాలను పరిశీలించి రోజూవారి నివేదికలను అందజేయాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించాలని అన్నారు. వారం రోజులుగా సీఎంఆర్ సరఫరా చేయని మిల్లర్లకు నోటీసులు జారీచేయాలని అధికారులను ఆదేశించారు.ఈసమావేశంలో




అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ ఓ భుజంగ్ రావు, నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, డీఎస్ వో నందిత, డీఎం సివిల్ సప్లయిస్ శ్రీకళ, తహసీల్దార్లు, అధికారులు, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ రాస్తారోకో



ఖానాపూర్ మే 16(తరణం బ్యూరో )రైతులు పండించిన వరి పంటకు రూపాయలు 500 బోనస్ ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మరిచారానిఈ మేరకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని జగన్నాథరావు చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహించడం జరిగిదని అన్నారు మహాలక్ష్మి పెన్షన్ గృహ లక్ష్మి పథకం వెంటనే ప్రారంభించాలలి అన్నారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు రాజా గంగన్న పట్టణ అధ్యక్షులు కటికే రాజు తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడం పట్ల సంతోషం వ్యక్తం టీఎన్జీవో యూనియన్



నిర్మల్ మే 16(తరణం బ్యూరో )జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసినందుకు టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులకు, ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడం ఎంతో గొప్పవిషయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి ప్రభాకర్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్ జయం, సెక్రటరీ ఎస్ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాములు, నిర్మల్ టౌన్ కార్యదర్శి డి శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ్, సుధాకర్, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ ను కలిసినవారిలో ఉన్నారు.

# కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వమే వస్తుందు..బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి



పఠాన్ చేరు, మే 16 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల ముగియడంతో సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ డబల్ డిజిట్ కైవసం చేసుకుంటుందని అదేవిధంగా కేంద్రంలో మళ్లీ భారతీయ జనతా పార్టీ అధికారంలో వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు నాయకులకు అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, అనంతరావు కులకర్ణి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు, పఠాన్ చేరు నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ కొత్త, తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో నష్టపోయిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ మే 16(తరణం బ్యూరో ) ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంద్రవెల్లి మండలం లాల్ టెకడి గ్రామంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాల కారణంగా ఇండ్లపై గల కప్పులు కూలీ వర్షంతో ధాన్యం, వస్తువులు తడసి ముద్దాయినాయి.విషయం తెలుసుకున్నా ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గురువారం లాల్ టెకడి గ్రామాన్ని సందర్శించి,కూలిన ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ఎంఆర్ఓ కు ఫోన్ ద్వారా మాట్లాడి నష్టపోయిన వారికీ తక్షణ సహాయం అందజేయాలని ఆదేశించారు విద్యుత్ అధికారులతో మాట్లాడి గ్రామంలో త్వరీతగతిన కరెంటు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వ పరంగా అదుకుంటామని హామీ ఇచ్చారు. తనవంతుగా భారీగా నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి,సిరికొండ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ ను మర్యాద పూర్వకంగా కలిసినబి.విజయభాస్కర్ రెడ్డి కె.సురేష్ గౌడ్



శేరిలింగంపల్లి, మే 16 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంజారాహిల్స్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆరోగ్య మంత్రి దామోదర రాజ నర్సింహని మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమరగౌని సురేష్ గౌడ్ తో కలిసి మంత్రిని సన్మానించిన డిసీసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతిని మంటగలుపు తున్న హిందూ దేవాలయాల అధికారులు,

**-హిందూ దేవాలయాల్లో డ్రెస్ కోడ్ ఐడి కార్డులు ఎందుకు అమలు చేయరు**

**-దేవాలయాల్లో హిందూ సంస్కృతి కానరాని దీనస్థితి**

**-వారు దేవాలయ సిబ్బంది అనటానికి డ్రెస్ కోడ్ గానీ గుర్తింపు కార్డు గాని లేదు**

**-డీ.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్**



హైదరాబాద్ మే 16 ( తరణం బ్యూరో) దేవాలయాల్లో హిందూ సంస్కృతి కానరాని దీనస్థితి,వారు దేవాలయ సిబ్బంది అనటానికి డ్రెస్ కోడ్ గానీ గుర్తింపు కార్డు గాని లేదు ,దేవాలయంలో అధికారిని,సిబ్బంది పంజాబీ డ్రెస్సులు, స్లీవ్ లెస్ డ్రస్సులు వేసుకొని రావటం ఏమిటి అని భక్తులు విమర్శిస్తున్నారు.అక్కడే ఉన్న స్వీపర్లు మాత్రం హిందూ సంస్కృతిని పాటిస్తూ స్వచ్ఛంగా చీరలు కట్టుకునే విధులకు వస్తున్నారు.ప్రపంచ దేశాలు సైతం భారతీయ స్త్రీని గౌరవిస్తుంటే మన హిందూ దేవాలయాలలో మాత్రం ఆ సాంస్కృతి కనపడటం లేదు అని డీ.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్ అన్నారు.పూర్వకాలంలో రాజులు లేదా అనేకమంది దాతలు వారి సొంత ఆస్తులు వెచ్చించి దేవాలయాలు నిర్మాణం చేసి జన్మాంతం ఆ దేవాలయాలు ధూప దీప నైవేద్యాలకు ఎక్కడా కొదవ లేకుండా ఉండేందుకు భూములు డబ్బును ఫిక్స్ డిపాజిట్లు చేశారు.కానీ ఈనాడు హిందూ దేవాలయాలలో పనిచేసేటటువంటి ఈవో తదితర సిబ్బంది హిందూ ధర్మానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. సంస్కృతి సాంప్రదాయాలను కాలరాస్తున్నారు.లక్షలాది రూపాయలు ట్రెజరీ జీతాలు తీసుకుంటూ వారు గుడికి ఎప్పుడు వస్తారో తెలియదు ఎప్పుడు పోతారో తెలియదు రాజు మెత్తనైతే గుర్రం ఆరు కాళ్లతో నడిచింది అన్న సామెత ప్రకారం ఈవో సూపర్నెంట్ ఆలయానికి సరిగా రాకపోతే అక్కడ ఉన్న సిబ్బంది కూడా ఎవరి ఇష్టం వారిదే వారు సమయపాలన పాటించరు.ఎందుకంటే ఆ దేవాలయాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటాయి కాబట్టి రాజకీయ అజమానిషి,ఇగో ఎక్కువ. నేను చూస్తానులే నీకెందుకు నేను ఆ నాయకుడికి ఫోన్ చేస్తానులే అంటాడు ఆ పెద్దమనిషి. ఎప్పుడొస్తారో ఎక్కడికి పోతారో తెలియదు దాతలు ఇచ్చినటువంటి దేవాలయాలు అనేక ఆస్తులు కట్టబెడితే ఇక్కడ పని చేసేటటువంటి సిబ్బంది రాజకీయ కేంద్రాలుగా తయారు చేస్తున్నారు.దేవాలయాల నేడు ఇవి రాజకీయ కేంద్రాల గా తయారు అయ్యాయని నివ్వెరపోతున్నారు. వస్త్రధారణ గుర్తింపు కార్డు వీరికి ఉండదు ఆలయాలలో పనిచేసే ఈవో కానీ సూపర్ నిడెంట్ గాని తదితర సిబ్బందికి వస్త్రధారణ లోపం బూయిస్టం కనీసం గుర్తింపు కార్డు ఉండదు కానీ దేవాలయాలకు వచ్చేటటువంటి భక్తులపై దురుసుగా ప్రవర్తిస్తుంటారు లికించలేని పదాలు బొంకుతారు.నీకు దేవాలయ సిబ్బంది అని వస్త్రధారణ లేదా నీకు కనీసం గుర్తింపు కార్డు లేకపోవడం దౌర్భాగ్యం మా హిందూ దేవాలయాలు చేసుకున్న పాపమా? శాపమా?గతంలో జగ్గయ్యపేట డివిజన్లో పనిచేసిన మహిళా ఈవోలు సిబ్బంది చాలామంది హిందూ స్త్రీగా చీర కట్టుకొని నుదుటిని బొట్టు పెట్టుకుని దేవాలయాల్లో పరిపాలన కొనసాగించారు.కానీ రాను రాను ఇప్పుడు ఉదాహరణకు వేదాద్రి దేవాలయంలో పనిచేస్తున్నటువంటి ఆలయ ఈవో అక్కడ పనిచేసే ఆఫీసు మహిళా సిబ్బంది పంజాబీ డ్రెస్సులు స్లీవ్ లెస్ డ్రస్ వేసుకొని రావటం ఈ దౌర్భాగ్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.కానీ ఆ దేవాలయాల్లో పనిచేస్తే స్వీపర్లు మాత్రం హిందూ ధర్మాన్ని సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ వారికి ఏవైతే డ్రెస్ కోడ్ ఇస్తారో ఆ డ్రెస్ తో అక్కడ పనిచేయటం కొంతైనా హిందూ ధర్మానికి న్యాయం జరుగుతుందేమో అని హిందూ బంధువులు భక్తులు అనుకుంటున్నారు.చూద్దాం రానున్న కాలాల్లో ఎలాంటి చర్యలు తీసుకుంటారో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు...?

# ఏపీ పట్టణ ఓటర్లలో వెల్లువెత్తిన చైతన్యం

అమరావతి: మే 16 (తరణం బ్యూరో)ఈ ఎన్నికల్లో పట్టణ ఓటర్లలో చైతన్యం వెల్లివిరిసింది.పట్టణ ప్రాంతాల్లో ఓటు వేయడానికి అంతగా ఆసక్తి చూపరన్న అభిప్రాయాన్ని ఈ ఎన్నికల్లో అక్కడి ఓటర్లు తప్పని నిరూపించారు. పోలింగ్ రోజున ఉదయం 6 గంటల నుంచే బారులుతీరి, మూడు నాలుగు గంటల పాటు క్యూల్లో నిలబడి మరీ ఈసారి పట్టణ ప్రాంత ప్రజలు ఓట్లు వేశారు. 2019తో పోలిస్తే... ఈ ఎన్నికల్లో పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం గణనీయంగా పెరగడమే దీనికి నిదర్శనం. పూర్తిగా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న, సగానికిపైగా పట్టణ ప్రాంతంలో ఉన్న 32 నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. వాటిలో 25 నియోజకవర్గాల్లో 2019 కంటే ఓటింగ్ శాతం పెరిగింది. ఏడు నియోజకవర్గాల్లో మాత్రం స్వల్పంగా తగ్గింది.విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలో అత్యధికంగా 11.59% పోలింగ్ పెరిగింది. 7.18%తో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రెండోస్థానంలో ఉంది. తిరుపతిలో బోగస్, డూప్లికేట్ ఓటర్లను వైకాపా నాయకులు గణనీయంగా చేర్పించారు. ఈసారి దొంగ ఓట్లను కట్టడి చేయడం అక్కడ ఓటింగ్ శాతం తగ్గడానికి ఒక కారణం. నంద్యాల, తెనాలిల్లోనూ ఓటింగ్ శాతం తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార వర్గాలవారు, యువత ఎక్కువగా ఉంటారు. ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలు, ధరల పెరుగుదల, ఛార్జీలు, పన్నుల బాదుడు, ఉపాధి లేకపోవడం వంటివి ఈసారి వారిపై బాగా ప్రభావం చూపాయి. ప్రభుత్వంపై పట్టణ ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అందుకే వారంతా ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి కసిగా ఓట్లు వేశారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. చాలాచోట్ల రాత్రి 9-10 గంటల వరకు కూడా ఓపికగా క్యూల్లో ఎదురుచూసి మరీ ఓటు వేశారు. రాత్రి బాగా పొద్దుపోయేంత వరకూ పోలింగ్ జరిగిన నియోజకవర్గాల్లో మెజార్టీ పట్టణ ప్రాంతాల్లోనే ఉన్నాయి.రాష్ట్రంలోని 32 పట్టణ నియోజక వర్గాల్లో 2019,2024 ఎన్నికల్లో ఓటింగ్ తేడా ఇలా (పోస్టల్ బ్యాలట్ కాకుండా)

# భారతీయుడు 2' టీమ్ సర్‌ప్రైజ్ ఇవ్వనుందా.. వైరలవుతోన్న అప్‌డేట్స్

ఇంటర్నెట్ డెస్క్: మే 16 (తరణం బ్యూరో)కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'భారతీయుడు 2' వీళ్లిద్దరి కాంబినేషన్‌లోనే వచ్చిన హిట్ సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా ఇది రానుంది.తాజాగా దీనికి సంబంధించిన కొన్ని అప్‌డేట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మూడో భాగంపై కూడా వార్తలు వస్తుండడంతో సినీ ప్రియులు సంబర పడుతున్నారు.'భారతీయుడు 2'తో పాటే మూడో భాగాన్ని కూడా సిద్ధం చేస్తున్నట్లు టీమ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. పార్ట్ 3కు (సంబంధించిన షూటింగ్‌ను కూడా శంకర్ %) కంప్లీట్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రెండు సినిమాలను ఏడాదిలోపే విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం. 'భారతీయుడు 2' ట్రైలర్ రిలీజ్ కోసం యూనిట్ ఓ భారీ ఈవెంట్‌ను ప్లాన్ చేస్తోందట. ఇప్పటికే పనులు పూర్తయినట్లు టాక్. జూన్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు చిత్రబృందం గతంలోనే తెలిపింది. జూన్‌కు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కష్టమని అందుకే దీన్ని జులై 12కు వాయిదా వేసినట్లు టాక్ వినిపిస్తుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఈ మూవీ టీమ్ భారీ సర్‌ప్రైజ్‌కు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. పార్ట్2 క్లైమాక్స్‌లోనే మూడో భాగం ట్రైలర్‌ను ప్రదర్శించాలని చూస్తోందట. దానితో పాటే పార్ట్-3 విడుదల తేదీని కూడా ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.గాయంతోనే కేన్స్‌కు ఐశ్వర్యరాయ్.. వీడియో వైరల్1996లో శంకర్ దర్శకత్వంలో వచ్చి సంచలనం సృష్టించింది 'భారతీయుడు'. సేనాపతి పాత్రలో కమల్ (%ఖుఝిశ్రీ ఙుఖుయిఅ%) ఆహార్యం, హావభావాలు ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' మరోసారి మ్యాజిక్



చేసేందుకు సిద్ధమైంది. ఇది విడుదలైన వెంటనే మూడో భాగానికి సంబంధించిన నిర్మాణాంతర పనుల్ని మొదలు పెట్టనున్నారు.

# గాయంతోనే కేన్స్‌కు ఐశ్వర్యరాయ్.

## . వీడియో వైరల్



ఇంటర్నెట్ డెస్క్: మే 16. (తరణం బ్యూరో)ప్రతి ఏడాది కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఐశ్వర్య తన లుక్‌తో ప్రత్యేక కళ తెస్తారు. ఈ వేడుక కోసం కుమార్తెతో కలిసి ప్రయాణమయ్యారు.ఈ నేపథ్యంలో ముంబయి విమానాశ్రయంలో కుడిచేతికి కట్టుతో కనిపించారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ కావడంతో ఆమె అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఐష్‌కు ఏమైందంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ గాయంతో కేన్స్ 2024) రెడ్ కార్పెట్‌పై ఐశ్వర్య ఎలా నడుస్తారంటూ సందేహం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం గాయమైనప్పటికీ కేన్స్‌కు సిద్ధం కావడంపై ఆమె నిబద్ధతను కొనియాడుతున్నారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఊర్వశి హొయలు.. సక్సెస్ జోష్‌లో అదితిఏ సినీ వేడుకలో అయినా విభిన్న కాస్ట్యూమ్స్‌తో కనిపించి ఆకట్టుకునే ఐశ్వర్య ప్రతి ఏడాది కేన్స్ (%ఖుఅఅవం%)లో తళుక్కున మెరిసి తన లుక్‌తో ట్రెండ్ సెట్ చేస్తారు. ఈ ఏడాది ఆమె ఎలా కనిపిస్తారా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆమె కనిపించగానే తమ కెమెరాల్లో క్లిక్‌మనిపించేందుకు వందల మంది ఫొటోగ్రాఫర్లు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం ఫ్రాన్స్ వేదికగా 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఎ ఖీఅట్టహాసంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా సినీ తారలు, సెలబ్రిటీలు నూతన డిజైనర్ దుస్తుల్లో రెడ్ కార్పెట్‌పై హొయలుపోతూ కనిపిస్తున్నారు. ఇప్పటికే ఊర్వశీ రౌతేలా పింక్ కలర్ స్టైలిస్ డ్రెస్సులో మెరిశారు. ఈ నెల 25 వరకు కొనసాగనున్న ఈ వేడుకల్లో ఐశ్వర్యతో పాటు అదితి రావు హైదరీ, శోభితా ధూళిపాళ్ల, కియారా అద్వాణి కనిపించనున్నారు.

# నా బ్యాంకు అకౌంట్ హ్యాక్ అవలేదు.. నేనే రూ.3500 కోసం రిక్వెస్ట్ పెట్టా

హైదరాబాద్: మే 16. (తరణం బ్యూరో) తన బ్యాంకు ఖాతా ఏమీ హ్యాక్ అవలేదని, తానే డొనేషన్ కోసం వివరాలు షేర్ చేశానని, సినీ నటి రేణు దేశాయ్ అన్నారు. జంతు సంరక్షణ కోసం రూ.3500 విరాళంగా ఇవ్వాలంటూ ఇన్‌స్టా వేదికగా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్ అయింది.దీంతో పలువురు నెటిజన్లు స్పందించారు. మరికొందరేమో, ఆమె బ్యాంకు ఖాతాను గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్ చేసి, ఇలా డబ్బులు అడుగుతున్నారని సామాజిక మాధ్యమాల్లో పోస్టుల పెట్టారు. ఈ క్రమంలో రేణు దేశాయ్ వీడియో విడుద చేశారు. తాను ఆ పోస్ట్ పెట్టడం వెనుక కారణాన్ని వివరించారు."అందరికీ నమస్కారం. కొన్ని రోజుల కిందట నాకు ఫుడ్ పాయిజన్ అయింది. హెల్త్ బాగోలేక వీడియోలు చేయడం లేదు. రూ.3500 కోసం రిక్వెస్ట్ నేనే పెట్టాను.. నా బ్యాంకు ఖాతా హ్యాక్ అవలేదు. విరాళం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. జంతు సంరక్షణ కోసం నేను రెగ్యులర్‌గా విరాళాలు ఇస్తూ ఉంటాను. దేనికి ఎంత విరాళం ఇవ్వాలనే దానిపై నెలవారీ నాకొక బడ్జెట్ ఉంటుంది. దాని ప్రకారం ఇస్తాను. నా దగ్గర ఉన్న మొత్తం డబ్బు ఇచ్చేస్తే, నా కోసం, నా పిల్లలకు ఏమీ మిగలదు. ఇంటి అవసరాలు చూసిన తర్వాత మిగిలితే, అప్పుడే విరాళాలు అందిస్తాను. మీరు నా సామాజిక మాధ్యమాలను ఫాలో అవుతుంటే మీకు ఆ విషయం తెలుస్తుంది. గత రెండు, మూడు నెలలుగా మాత్రమే విరాళాలు ఇవ్వడం మొదలు పెట్టాను. ఆకలితో బాధపడే చిన్నారుల కోసం, సంరక్షణ అవసరమైన కుక్కలు, పిల్లులు, ఆవులకు సాయం చేస్తా. రాబోయే ఏడాదిన్నరలో షెల్టర్ కట్టేందుకు ప్రయత్నిస్తున్నా. అప్పుడు అధికారికంగా మీ నుంచి విరాళాలు అడుగుతాను. నా బ్యాంకు ఖాతా హ్యాక్ అయిందని మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. మీరు పంపిన డబ్బులు వచ్చాయి. ఆ మొత్తంతో ఏర్పాటు చేసిన ఆహారానికి సంబంధించిన వివరాలను త్వరలోనే పంచుకుంటా" అని రేణు దేశాయ్ అన్నారు.గత కొన్ని



రోజులుగా రేణు దేశాయ్ సోషల్ మీడియా నుంచి పెద్దగా అప్‌డేట్స్ లేవు. ఇదే సమయంలో రూ.3500 కావాలని కోరుతూ రేణు దేశాయ్ ఇన్‌స్టా ఖాతాలో ఓ మెసేజ్ పోస్టు అయ్యింది. క్యూఆర్ కోడ్ కూడా షేర్ చేశారు. ఈ పోస్టు చేసిన 5 నిమిషాల్లోనే కొంత మంది అభిమానులు స్పందించారు. వెంటనే డబ్బులు పంపారు. దీంతో ఈ అంశం వైరల్ అయింది. దాదాపు 20ఏళ్ల తర్వాత 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రంలో వెండితెరపై కనిపించారు రేణుదేశాయ్. స్టూవర్ట్‌పురం దొంగ నాగేశ్వరరావు జీవితంలోని కొన్ని సంఘటనల ఆధారంగా ఈ మూవీని తీర్చిదిద్దారు. రవితేజ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రేణుదేశాయ్.. హేమలత లవణం పాత్రలో కనిపించారు.

# ఆమెను ఎవరు రెండుసార్లు చూసింది లేదు.. భయపెడుతున్న లవ్ మీ ట్రైలర్




ఇంటర్నెట్ మే 16 (తరణం బ్యూరో)కుర్ర హీరో ఆశిష్, బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య జంటగా అరుణ్ భీమవరపు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం లవ్ మీ.. ఇఫ్ యూ డేర్ అనేది ట్యాగ్ లైన్.దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ పై హర్షిత్ రెడ్డి, హన్సితారెడ్డి, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈపాటికే ఈ చిత్రం రిలీజ్ కావాల్సి ఉండగా కొన్ని కారణాల వలన వాయిదా పడింది. ఇక ఈ చిత్రం మే 25 న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మేకర్స్ అందులో భాగంగా నేడు ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు.ట్రైలర్ ఆద్యంతం భయపెడుతుంది. మొదటి నుంచి దెయ్యంతో ప్రేమకథ అని చెప్పుకుంటూ రావడంతో సినిమాపై హైప్ పెరుగుతూ వచ్చింది. ఈ ట్రైలర్ ఆ హైప్ ను ఇంకా పెంచింది. "ఆరోజు రాత్రి సరిగ్గా 8 గంటలకు ఒక అలారం మోగుతుంది" అని ఒక అమ్మాయి బేస్ వాయిస్ తో ట్రైలర్ మొదలయ్యింది. అర్జున్ కు ప్రతిదీ తెలుసుకోవాలనే ఆసక్తి ఎక్కువ. ఎవరైనా అది చేయొద్దు అని చెప్తే అది చేసేదాకా వదిలిపెట్టడు. డేంజర్ అనే పదం వినిపిస్తే చాలు అసలు అక్కడ డేంజర్ ఏముంది అని తెలుసుకోవడానికి అక్కడికే వెళ్తాడు.అలాంటి అర్జున్ కు.. దివ్యావతి అనే దెయ్యం గురించి తెలుస్తుంది. ఆమెను ఎవరైనా పిలిస్తే చంపకుండా వదిలిపెట్టదు అనేది ఆ ఊరి నమ్మకం. ఇది విన్న అర్జున్.. దివ్యావతి ఉన్న బంగ్లాకు వెళ్లి.. ఆమెను పిలుస్తాడు. ఆమెను ప్రేమించమని కోరతాడు. అలా దెయ్యంతో ప్రేమకథ మొదలవుతున్నట్లు చూపించారు. దెయ్యం చంపడానికి వచ్చినా అర్జున్ ప్రేమతో ఆమెను మారుస్తాడు. మరి చివరికి దివ్యావతిని అర్జున్ ప్రేమలోకి దించుతాడా.. ? అసలు దివ్యావతి ఎందుకు దెయ్యంగా మారింది.. ? అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.ఇప్పటివరకు ఈ సినిమాలో వైష్ణవి చైతన్యనే దెయ్యంగా మారుతుంది అనుకున్నారు. కానీ ట్రైలర్ లో మరో హీరోయిన్ సిమ్రాన్ చౌదరిని చూపించడంతో దెయ్యం ఆమెనే అని తెలుస్తోంది. ఇక ట్రైలర్ అంతా ఒక ఎత్తు అయితే.. కీరవాణి సంగీతం మరో ఎత్తు అని చెప్పొచ్చు. ప్రస్తుతం ఈ ట్రైలర్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ఆశిష్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

# కంగనా 'ఎమర్జెన్సీ' మరోసారి వాయిదా.

## . కారణమిదే

ఇంటర్నెట్ డెస్క్: మే 16. (తరణం బ్యూరో)బాలీవుడ్ కథానాయిక కంగనా రనౌత్ తాజాచిత్రం 'ఎమర్జెన్సీ' ఈ సినిమా మరోసారి వాయిదా పడింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది.ఈ సినిమా జూన్ 14న విడుదలచేయనున్నట్లు గతంలో ప్రకటించారు. అయితే, కంగనా ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉండడంతో వాయిదా వేశారు.'మా క్వీన్ కంగనా రనౌత్‌పై మీరు చూపుతున్న ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు. దేశం కోసం తన కర్తవ్యాన్ని నిర్వర్తించడానికి, దేశానికి సేవ చేయాలని ఆమె నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రస్తుతం పూర్తి ప్రాధాన్యతను రాజకీయాలకు ఇస్తున్నారు. అందుకే ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నాం. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తాం. ఈ సినిమా కచ్చితంగా మీకు నచ్చుతుందని హామీ ఇస్తున్నాం. నిరంతరం సపోర్ట్ చేస్తున్నందుకు కృతజ్ఞతలు' అని పోస్ట్‌లో పేర్కొంది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ అభ్యర్థిగా భాజపా తరపున కంగనా పోటీ చేయనున్న విషయం తెలిసిందే.గాయంతోనే కేన్స్‌కు ఐశ్వర్యరాయ్.. వీడియో వైరల్'ఎమర్జెన్సీ'విషయానికొస్తే.. కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. స్వతంత్ర భారతదేశంలో చీకటి రోజులుగా పిలిచే ఎమర్జెన్సీ నాటి పరిస్థితుల్ని ఆధారంగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో కంగన.. ఇందిరా గాంధీ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఆమె నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. ఒక




సందర్భంలో ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. తనకు సంబంధించిన ఆస్తులన్నింటినీ దీని కోసం తనఖా పెట్టినట్లు చెప్పారు. మొదటి షెడ్యూల్ సమయంలో డెంగీ బారినపడి రక్తకణాల సంఖ్య భారీగా పడిపోయినా షూట్‌లో పాల్గొనాల్సి వచ్చిందన్నారు.

# దేవర ముంగిట నువ్వెంత': ఎన్టీఆర్ మూవీ సాంగ్‌పై నిర్మాత ఆసక్తికర ట్వీట్

ఇంటర్నెట్ డెస్క్: మే 16. (తరణం బ్యూరో)'దేవర' పాటపై నిర్మాత నాగవంశీ ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్) వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రజనీకాంత్ 'జైలర్'లోని హిట్ సాంగ్ 'హుకుం'మించేలా దేవర గీతం ఉంటుందంటూ ట్వీట్ పెట్టారు. మే 19న దేవర ఫస్ట్ సింగిల్ రిలీజ్ కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేసిన ఆయన.. "మీ అందరి కంటే ముందు నేను పాట విన్నా. నన్ను నమ్మండి. హుకుం పాటను మరిచిపోతారు. సంగీత దర్శకుడు అనిరుధ్ అందించిన ఈ మాస్ పాట మరో స్థాయిలో ఉంటుంది" అని పేర్కొన్నారు. 'దేవర ముంగిట నువ్వెంత..' అంటూ ఫైర్ ఎమోజీ జోడించారు. దీన్ని బట్టి ఈ లైన్‌తోనే పాట ప్రారంభం కానుందని అర్థమవుతోంది.ఎన్టీఆర్‌హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న చిత్రమే 'దేవర'. ఓ తీర ప్రాంతం నేపథ్యంలో రెండు భాగాలుగా రూపొందుతోంది. ఈ మూవీతోనే బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి ఇంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడు. తొలి భాగం అక్టోబరు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. నిర్మాత ట్వీట్‌తో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'జైలర్' చిత్రానికీ అనిరుధే మ్యూజిక్ ఇచ్చిన సంగతి తెలిసిందే.



17.05_Thur-Tharanam 1-8.qxd 5/16/2024 9:09 PM Page 7



## ఐ ప్యాక్ బృందంతో భేటీ సిఎం జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు.



విజయవాడ మే 16 తరణం విలేఖరిఎన్నికల ఫలితాలపై తొలిసారిగా స్పందించిన సీఎం జగన్జూన్ 4 ఏపీ ఫలితాలు చూసి దేశం షాక్ అవబోతోందిమరోసారి అధికారంలోకి వస్తున్నాం.22 ఎంపీ సీట్లు గెలవబోతున్నాం2019 కంటే 151 కంటే ఎక్కువ అసెంబ్లీ సీట్లు రానున్నాయిప్రశాంత్ కిషోర్ ఊహించిన దానికంటే వైసిపికి ఎక్కువ సీట్లుప్రజలకు ఈ ఐదేళ్లకు మించిన గొప్ప పాలన అందిస్తాం ఐ ప్యాక్ టీం చేసిన సేవలు వెలకట్టలేనిది.రాష్ట్రంలో మన ప్రభుత్వాన్ని త్వరలో మళ్ళీ ఏర్పాటు చేస్తున్నాం.పేరు పేరున ఐ ప్యాక్ టీం సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న సిఎం జగన్

## రైతులకు సబ్సిడీ వేరుశనగ, పచ్చిరొట్ట ఎరువులు పంపిణీ

### జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

అన్నమయ్య మే 16 (తరణం బ్యూరో)జిల్లాలోని రైతులకు సబ్సిడీపై వేరుశనగ మరియు పచ్చిరొట్టె ఎరువులైన జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని రైతులందరికీ 40% సబ్సిడీపై వేరుశనగ, జీలుగ, పిల్లిపెసర విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని జనుము 2578 క్వింటాళ్లు, జీలుగ 2492 క్వింటాళ్లు, పిల్లిపెసర 76 క్వింటాళ్లు మంజూరయ్యాయన్నారు. వేరుశనగ కె-6 రకం 35323 క్వింటాళ్లు, నారాయణీ 18046 క్వింటాళ్లు, టిసిజిఎస్900 క్వింటాళ్లు, కదిరి లేపాక్షి 1114 క్వింటాళ్లు జిల్లాకు వచ్చాయన్నారు. రైతులందరూ తమ పరిధిలోని రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి కావాల్సిన విత్తనాలు ఎంపిక చేసుకొని తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలోని మండల వ్యవసాయాధికారులు మరియు గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ఈ విషయాన్ని రైతులకు తెలియజేసి రైతుల పేర్లు నమోదు చేయాలన్నారు.

## ఎన్నికల ఫలితాలలో టిడిపిది ఘనవిజయం

### టిడిపి నాయకులు కుప్పాల వెంకటసుబ్బయ్య



సిద్దవటం మే 16(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి)జూన్ 4న జరిగే ఎన్నికల ఫలితాల లో టిడిపి ఘనవిజయం సాధించి చంద్రబాబే సీఎం అవుతారని ఉమ్మడి కడప జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్య తెలియజేశారు సిద్ధవటం మండలం పాలకొంఢ్రాయుని పల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీలో అధికారంలోకి తెలుగుదేశం ప్రభుత్వం రాబోతుందని చంద్రబాబు ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కబోతున్నారని ప్రజలు ఊహించనంత సీట్లు రాబోతున్నాయి అని తెలిపారు. జూన్ 4న ఏపీ ఫలితాలు చూసి వైసిపి ప్రభుత్వం షాక్ కు గురవుతుందని ఎక్కువ సీట్లు వస్తాయి.155 ఎమ్మెల్యే, 20 ఎంపీ సీట్లను గెలవబోతున్నాం. వచ్చే టిడిపి ప్రభుత్వం ప్రజలకు మేలు చేకూర్చోందని వ్యాఖ్యలు చేశారు



మహారాష్ట్రలోని శ్రీ షిరిడి సాయిబాబాను దర్శించుకున్న చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి

## పటిష్టమైన భద్రత నడుమ బ్యాలట్ బాక్స్ ల స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు.

### పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు విధులు పర్యవేక్షణ. జిల్లా ఎస్ పి సిద్ధార్థ కౌశల్







కడప మే16 (తరణం క్రైమ్ రిపోర్టర్)సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం ఇ.వి.ఎం. బాక్స్ లను జిల్లా కేంద్రం లోని రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మౌలానా అజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీ వద్ద ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ ల భద్రతా ఏర్పాట్లను బుధవారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... స్ట్రాంగ్ రూమ్ ల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు మరియు సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతను కల్పించాలని ప్రతి ఒక్క సిబ్బంది మరియు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు 144 సెక్షన్ అమల్లో ఉ ంటుందన్నారు. జిల్లాలో ఎవరైనా హింసాత్మకమైన ఘటనలకు పాల్పడిన, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎక్కడ కూడా 4 గురు అంతకు మించి గుంపులు, గుంపులుగా ఉండకూడదని, అనుమతులు లేకుండా ఎక్కడ సభలు, ప్రచారాలు నిర్వహించకూడదన్నారు. ఎవరైనా అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఎ.ఆర్ డి.ఎస్పీ మురళీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూంల వద్ద అప్రమత్తంగా విధులు నిర్వహించాలి...

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్





నెల్లూరు మే 16(తరణం బ్యూరో )ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ విధులు నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ ఎం హరినారాయణన్ సూచించారు. గురువారం నెల్లూరు రూరల్ మండల పరిధిలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటుచేసిన రిజిష్టరులో సంతకం చేసిన కలెక్టర్, పోలీసు అధికారులతో కలిసి స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. కౌంటింగ్‌కు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీని పరిశీలించారు. ఈ గ్యాలరీలో రాజకీయపార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు కౌంటింగ్ ప్రక్రియను వీక్షించేందుకు సిసి టీవీలను ఏర్పాటుచేశారు. అలాగే 8 నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములను మానిటరింగ్ చేసేందుకు మూడు షిఫ్టుల్లో సిబ్బందితో ఏర్పాటుచేసిన కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఈ నెల 26న ఉచిత బలిజ వివాహ పరిచయ వేదిక.

### యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు.

మదనపల్లి మే 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా, మదనపల్లె బలిజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ (ఆదివారం) సిటిఎం రైల్వే స్టేషన్,తిరుపతి రోడ్డులో గల శ్రీ శ్రీనివాస కళ్యాణమండపం నందు జి.వి.ఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జివిఆర్ బలిజ ఫ్రీ మ్యాట్రిమోనీ వ్యవస్థాపకులు జి.వి.రమణ, సిటిఎం సర్పంచ్ ఎస్.ఆనంద పార్థసారథి, కొత్తవారిపల్లి సర్పంచ్ పి.మహేష్ బాబు, బి.చంద్ర,పి.శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ వివాహం కాని బలిజ యువతీ,యువకులు పెళ్లి సంబంధాలు చూసు కోవాలనే సదుద్దేశంతో ఈ వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేశామన్నారు.26వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగు తుందన్నారు.కావున ఆసక్తి కలిగిన బలిజ యువతీ, యువకులు 4ఐ6 సైజ్ కలర్ ఫోటోతో హాజరు కావాలన్నారు.ఈ అవకాశాన్ని నియోజక వర్గంలోని బలిజ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.మరిన్ని వివరాలకు పి.శ్రీనివాసులు 9398553634,బందం చంద్ర 9701747941 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.





## సమాజ భాగస్వామ్యంతో డెంగు అరికట్టవచ్చు

### -నేషనల్ డెంగు డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు

కడప మే 16 ( తరణం బ్యూరో) గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో... నేషనల్ డెంగు డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో.. అవగాహన సదస్సు నిర్వహించారు ."సమాజ భాగస్వామ్యంతో డెంగు అరికట్టవచ్చు" అను సందేశము ద్వారా ప్రజలకి అవగాహన కల్పించాలని, ఫ్రైడే డ్రైడే సమర్థవంతంగా చేపట్టాలని, వ్యక్టర్ కంట్రోల్ అండ్ హైజినిక్ యాప్ లో ఏ.ఎన్.ఎం. లు అప్లోడ్ చేయాలని, చెత్త కుప్పలు, నీటితో నిండిన చిన్న చిన్న నీటి గుంతలను మట్టితో మూసివేయాలని, ఏ.ఎన్.ఎం. లు అప్లోడ్ చేసిన ఈ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పి.ఆర్.ఓ., డి.పి.ఓ. క్లియర్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎల్.పి.ఓ. మస్తాన్ వల్లి, రిమ్స్ మైక్రోబయాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. నాగ సుధా, ఎం.హెచ్.ఓ. డాక్టర్. చంద్రశేఖర్, డి.ఎం.ఓ. మనోరమ, ఎస్.ఓ. రమేష్ రెడ్డి, ఏ.ఎం.ఓ. వెంకటరెడ్డి, పి. రామసుబ్బారెడ్డి, రాఘవ,సబ్ యూనిట్ ఆఫీసర్స్ ఎం.వి.వి. ప్రసాద్, మురళి, లక్ష్మీ రెడ్డి, డీప్యూటీ డెమో డి రమణమ్మ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేంద్ర, రిమ్స్ పీజీ స్టూడెంట్స్ పాల్గొన్నారు.



17.05_Thur-Tharanam 1-8.qxd 5/16/2024 9:09 PM Page 8



# జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్

### -జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు





కడప మే 16 ( తరణం బ్యూరో)జిల్లాలో 2025 నాటికి క్షయ వ్యాధి నిర్మూలించడానికి 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ క్షయ వ్యాధి రాకుండా అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమమును ఈరోజు యు పి హెచ్ సి రాధాకృష్ణనగర్ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు ప్రారంభించారు. ప్రతి గురువారము 645 సచివాలయాలలో అడల్ట్ బిసిజి టీకాల కార్యక్రమము జరుగుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో టీబి వచ్చి తగ్గిపోయిన వారు , టీబి రోగులతో సన్నిహిత సంబంధం కలిగిన వారు, 60 సంవత్సరములు పైబడిన వారు, మధుమేహం (డయాబెటిక్) కలిగిన వారు, పొగతాగే వారు, 18 కేజీల కంటే తక్కువ బరువు ఉన్నవారు ఈ బీసీజీ టీకా వేపించుకోవాలని, ఈ టీకా ద్వారా ఎటువంటి దుష్పరిమాణాలు లేవని అపోహలు వద్దని అర్హులైన ప్రతి ఒక్కరూ టీకా వేయించుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు, గర్భవతులు మరియు పాలిచ్చు తల్లులు, హెచ్ఐవి వ్యాధితో ఉన్నవారు , ఏ వ్యాధితో అయినా బాధపడుతున్న వారు ఈ అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ తీసుకొనుటకు అర్హత లేని వారిని తెలియజేశారు. ఈ బీసీజి టీకా కార్యక్రమములో డాక్టర్ నాగరాజు , డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్ డిఐఓ కూడా బిసిజి టీకా వేయిపించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్నకుమారి రీజనల్ డైరెక్టర్ , డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ డిఐఓ , డాక్టర్ రవిబాబు , డాక్టర్ ఉటెదుళ్ళ నోడల్ ఆఫీసర్,డాక్టర్ సుమధుర మెడికల్ ఆఫీసర్, రమేష్ రెడ్డి , ముని రెడ్డి ,ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ అడ్మిషన్లు

### ప్రిన్సిపల్ నూర్జహాన్



కడప మే 16 ( తరణం విలేకరి)ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) రిమ్స్ రోడ్, కడప నందు 2024 - 25 అకడమిక్ సంవత్సరముకు గాను బాలురు మరియు బాలికలకు అడ్మిషన్లు జరుగుతున్నవి. విద్యార్థులు పై చదువులకు వెళ్లే దానికి సీనియర్ మోస్ట్ అధ్యాపకులచే శిక్షణ తరగతులు నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ నూర్జహాన్ తెలిపారు. కళాశాలలో సైన్స్, ఆర్ట్స్ మరియు ఒకేషనల్ (సి ఎస్ ఈ) గ్రూపులు కలవు. కావున ఇంటర్ లో చేరబోయే విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాలలో ఉదయం 10 గంటలనుండి అడ్మిషన్ అప్లికేషన్ ఇవ్వబడును. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నూర్జహాన్ తెలపడం అయినది

# ఘోర ప్రమాదం.. 15 మందికి గాయాలు



దోర్నాల మే 16 (తరణం విలేకరి)ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చిన్నారుట్ల చెంచుగూడెం సమీపంలో బొలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను కర్నూలు జిల్లా కోడుమూరు మండలం పేలకుర్తి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# గాయత్రి మంత్రము మహిమ



కడప మే 16 (తరణం విలేకరి)గాయత్రీ మంత్రమనేది ఒకటి వుందని తెలిసినా, అదేమిటో అసలు ఎలా జపించాలో తెలియదుకొందరికి మంత్రము తెలిసినా కాలంతోపాటు పరిగెడుతూ హడావిడిగా జీవితాలను గడపాల్సిరావటం వల్ల ఈ మంత్రాన్ని గబగబ బట్టీయం పట్టినట్టు మొక్కుబడిగా దేవుని ముందు అప్పగించేసి హమ్మయ్య ఈ రోజుకి చదివేసాను అనుకుంటారు.నిజానికి గాయత్రీ మంత్రాన్ని అలా చదవకూడదు. అసలు గాయత్రీ మంత్రమేమిటో అది ఎలా జపించాలో తెలుపవలెనని నాయొక్క చిన్న ప్రయత్నం.గాయత్రీ మంత్రము అంటేం, భూర్భువస్సువః, తత్ సవితుర్వరేణ్యం, భర్గోదేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్"ఇది మంత్రము. ఈ మంత్రాన్ని ఏకధాటిగా చదవకుండా మంత్రన్ని నాలుగు చోట్ల ఆపి చదవాలి. అది ఎలాగంటేఓంభూర్భువస్సువఃతత్సవితుర్వరేణ్యంభర్గోదేవస్య ధీమహిధియో యోనః ప్రచోదయాత్‌లా మంత్రం మధ్యలో నాలుగు సార్లు ఆపి చదవాలి.ఈ మంత్రములో "ఓం" అనేది "ప్రణవము", "భూర్భువస్సువః" లోని భూ, భువః, సువః అనేవి "వ్యాహృతులు". వ్యాహృతులు అనేవి దివ్యశక్తిని కలిగిన పదాలు. ఇవి మూడు లోకాలను సూచిస్తాయి. "తత్" నుంచి మిగిలిన భాగాన్ని "సావిత్రి" అని అంటారు.గాయత్రి మంత్రం లో 24 బీజాక్షరాలున్నాయి. వాటిని ఆధారం చేసుకుని నిర్మితమైన కొన్ని గొప్ప ఆలయాలను ఒకసారి అవలోకించుకుందాం.1. కంచి కామాక్షి మందిరం లో అమ్మవారు మూలవిరాట్టుగా కూర్చుని ఉన్న మంటపాన్ని గాయత్రి మంటపం అంటారు. ఆ ప్రాకారంలో 24 స్తంభాలున్నాయి. అవి 24 బీజాక్షరాలకు ప్రతీకలు. 2. కోణార్క్ లోని సూర్య దేవాలయ సముదాయం ఒక పెద్ద రథం మీద వున్నట్టు నిర్మించబడి వున్నది. ఆ రథానికి గాయత్రీ మంత్రానికి ప్రతీకగా 24 చక్రాలు వున్నాయి. వాటిని ఆంగ్లేయులు 24 గంటలని చెప్పారు. మనవాళ్ళు దానినే పట్టుకుని వేళ్లాడుతున్నారు.3. పురాణ కథనం ప్రకారం 24 ఋషులు వారి మంత్రశక్తిని ఈ 24 బీజాక్షరాలలో నిక్షిప్తం చేసారు. ధర్మచక్రం లో వున్నా 24 చువ్వలు వాటికి ప్రతీకలు. దాన్నే మనం సమయచక్రం అని కూడా అంటున్నాము.4. జైన సిద్ధాంతంలో 24 తీర్థంకరులు ఇది అవైధిక మతమైనా వాటికి మూలం మన వేదమే.5. 24 కేశవ నామాలు6. 24 తత్వాలు : ఐదు జ్ఞానేద్రియాలు, 5 కర్మేంద్రియాలు, పంచ తన్మాత్రలు, 5 మహాద్భూతాలు, బుద్ధి, ప్రకృతి, అహంకారం, మనస్సు7. ఛందస్సులలో ఒకానొక గొప్ప ఛందస్సు గాయత్రి పేరు మీద వున్నది. భగవద్గీతలో శ్రీ కృష్ణుడు ఇలా చెబుతాడు : " బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ చందసామాహం"8. రామాయణం లో 24 సహస్ర శ్లోకాలు.9. రామాయణం గాయత్రి మంత్రాన్నే ప్రతిపాదిస్తోంది. కావాలంటే మీరే ఒకసారి తరచి చూడండి. 1, 1001, 2001, 3001, 4001, ‰%..23001 శ్లోకాలను గనుక మీరు చూస్తె మీకు గాయత్రి మంత్రమే కనబడుతుంది. దీన్ని గాయత్రి రామాయణం అని కూడా అంటారు10. ఒక వీణలో 24 చిర్రలు వుంటాయి. సంగీత శాస్త్రం తెలిసినవాళ్ళు దీన్నే గాయత్రి ఉపాసన అని అంటారు.11. మన వెన్ను బాములో 24 ముద్రులాస్తులు వుంటాయి. వాటికి అధి దేవతలే గాయత్రి మంత్రాక్షరాలు."న గాయత్రీ త్రాహ్యా పరం మంత్రం .. నమాతా: పర దైవతం" అన్నారు పెద్దలు . 24 బీజాక్షరాలతో కూడిన గాయత్రీ మాతను ఒక్కసారి జపిస్తే చాలు, సర్వ పాపాలు హరిస్తాయంటారు. సకల దోషాలు తొలగి పోతాయంటారు. సకల దేవతా స్వరూపం గాయత్రీ. రామాయణ సారం గాయత్రీ . కోర్కెలు తీర్చే మంత్ర రాజం గాయత్రీ. విశ్వశాంతికి పరిష్కారం గాయత్రీ .. సకల కోర్కెలు ఈడేర్చే మహా మంత్రం గాయత్రీ .. 24 బీజాక్షర సంపుటి గాయత్రీ.. అలాంటి గాయత్రి మాతను స్మరణం చేసుకోవడం అంటే నిజంగా పూర్వ జన్మ సుకృతమే అని చెప్పాలి.

# వర్షాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

### -అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన



హైదరాబాద్ మే 16 ( తరణం బ్యూరో) హైదరాబాద్ లో కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం సెక్రటేరియట్‌లోని అన్ని విభాగాల అధికారులతో సీఎం మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలపై సచివాలయంలో వివిధ శాఖల ముఖ్య అధికారులతో రేవంత్ సమీక్ష నిర్వహించారు . ఈ సమావేశానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఆదాయ మార్గాలపైనా చర్చ..సీఎం రేవంత్ సెక్రటేరియట్‌లో నిర్వహిస్తున్న సమావేశంలో రాష్ట్రానికి వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయంపై అధికారులతో చర్చిస్తున్నారు. వాణిజ్య పన్ను, రవాణా, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, స్టాంప్స్, మైనింగ్ శాఖల్లో ఆదాయ రాబడి వివరాలపై సీఎం ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలు కోసం నిధుల సేకరణపై రేవంత్ సర్కార్ దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఆదాయవనరులను అన్వేషిస్తోంది.

# సమర్థవంతమైన సమాజ బాగాస్వమ్యంతో డెంగీ వ్యాధిని నివారిద్దాం.

### -జాతీయ డెంగ్యూ దినోత్సవము

ఒంగోలు మే 16 (తరణం బ్యూరో)సమర్థవంతమైన సమాజ బాగాస్వమ్యంతో డెంగీ వ్యాధిని నివారిద్దాం. ప్రతి సం. మే 16వ తేదీన దేశ వ్యాప్తంగా జాతీయ డెంగీ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ క్యాంపు ఆఫీస్ నందు జిల్లా టాస్క్ ఫోర్సు సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నినాదం "సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దము" ఈ నినాదమును ప్రజలలోకి తీసుకోనివెల్లి వారిలో ఈ డెంగ్యూ వ్యాది పట్ల అవగాహన కలిగించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.అన్ని గ్రామాలలోని మంచి నీటి ట్యాంకులను శుభ్రపరచి ఫ్రైడే డ్రై డే ను సమర్ధవంతంగా నిర్వహించవలసినడిగా జిల్లా పంచాయితి అధికారిని ఆదేశించారు. దర్శి పరిసర ప్రాంతాలలో ఈ సంవత్సరం డెంగ్యూ కేసులు అదికంగా నమోదు అయినందున, కారణమును కనుగొని నివారణ చర్యలను చేపట్టవలసినధిగా పంచాయతి అధికారులు , పశు సంవర్ధక శాక వారు సంయుక్తంగా కలిసి పనిచేయాలన్నారు. వెక్టార్ కంట్రోల్ యాప్ పెండింగ్ లేకుండా చూడాలని డి. యమ్.హెచ్.ఓ కు మునిసిపల్ కమీషనర్స్ కు సూచించారు. అన్ని శాఖలు కలిసి పనిచేయాలని తెలియచేసారు. యాంటి లార్వాల్ ఆపరేషన్లు సమర్ధవంతంగా నిర్వహించాలని పంచాయతి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో శాకల వారీగా డెంగీ వ్యాధి నివారణకు, దోమలను అరికట్టుటకు తీసుకోవలసిన చర్యలను చర్చించారు. ఈ సమావేశంలో జడ్.పి. సీఈఓ, డి.పి.ఓ. వైద్య విధాన పరిషత్, వైద్య ఆరోగ్య శాక, ఐ.సి.డి.ఎస్.,డి.ఆర్.డి.ఏ.ఎస్.సి.- రూరల్ వాటర్ సప్లై, జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్, ఇండస్ట్రీస్ మేనేజర్, జెడి ఫిషరీస్, డిడి మైన్స్ సోషల్, బిసి . ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు. మున్సిపల్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.